**వరుసగా పదో ఏడాది కూడా వరల్డ్ బెస్ట్ సిటీ ఇదే**

లండన్ నగరం... ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నెంబర్ వన్ ర్యాంక్ ను కైవసం చేసుకుంది. గత పదేళ్లుగా ఈ జాబితాలో లండన్ నగరమే వరల్డ్ బెస్ట్ సిటీగా ఉంటోంది. లండన్ తర్వాత స్థానాల్లో న్యూయార్క్, పారిస్, టోక్యో, సింగపూర్, రోమ్, మాడ్రిడ్, బార్సిలోనా, బెర్లిన్, సిడ్నీ, తదితర నగరాలు టాప్-10లో ఉన్నాయి. రియల్ ఎస్టేట్, టూరిజం, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఉన్న రిసోనెన్స్ సంస్థ.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**ఇజ్రాయెల్ ప్రధానికి ఐసీసీ అరెస్ట్ వారెంట్**

ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూపై అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసీసీ) అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. నెతన్యాహూతో పాటు ఇజ్రాయెల్ మాజీ రక్షణ మంత్రి యోవ్ గల్లాంట్‌పై, అలాగే హమాస్ నాయకుడు ఇబ్రహీం ఆల్ మస్రీకి ఈ వారెంట్ జారీ చేసింది. గాజాలో యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేకంగా చర్యల కొనసాగింపు.

సూర్యాపేట | శుక్రవారం | 22-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 291 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికిన గవర్నర్, సీఎం, కేంద్రమంత్రులు
- నేరుగా రాజ్ భవన్ చేరుకున్న ద్రౌపది ముర్ము
- నేడు లోక్ మంథన్-2024లో పాల్గొననున్న ద్రౌపది ముర్ము

హైదరాబాద్,నవంబర్22,(నిజం చెపుతాం) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. వివిధ అధికారిక కార్యక్రమాలలో హాజరయ్యేందుకు ఆమె నగరానికి వచ్చారు. హైదరాబాద్‌లో జరుగుతున్న కోటి దీపోత్సవానికి కూడా ఆమె హాజరుకానున్నారు. ఈ రోజు సాయంత్రం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క తదితరులు ఘనస్వాగతం పలికారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కూడా ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ఆమె నేరుగా రాజ్ భవన్ చేరుకున్నారు. అక్కడ కాసేపు విశ్రాంతి తీసుకొని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవానికి వెళ్లనున్నారు. రేపు శిల్పకళా వేదికలో జరుగుతోన్న లోక్ మంథన్-2024 కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆమె ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో నగరంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# డిసెంబర్ 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

## రైతు భరోసా, ఆసరా పింఛన్ల పెంపుపైనా అసెంబ్లీలో తీర్మానం చేసే అవకాశం

### ముఖ్యంగా రెవెన్యూ సవరణల్లో కీలకమైన ఆర్వోఆర్ చట్టాన్ని ఆమోదం

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణనపై చర్చించి ఆమోదం
- ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులకు ఆమోద తెలిపే అవకాశం

హైదరాబాద్,నవంబర్21,(నిజం చెపుతాం) తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులకు ఆమోద తెలిపే అవకాశం ఉంది. ముఖ్యంగా రెవెన్యూ సవరణల్లో కీలకమైన ఆర్వోఆర్ చట్టాన్ని ఆమోదించనున్నారు. దీని ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్టొచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. అదే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణనపై చర్చించి ఆమోదించనున్నారు. దీని ఆధారంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో రైతు భరోసా, ఆసరా పింఛన్ల పెంపుపైనా అసెంబ్లీలో తీర్మానం చేసే అవకాశం ఉంది. ఇది ఇలావుండగా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతుంది అలోపే కబినెట్ విస్తరణ జరుగుతుందని సమాచారం.ప్రస్తుతం ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. ఈ నేపథ్యంలో ఈ జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిదులకు, నాయకులకు రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాదాన్యత దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రపతికి వీడ్కోలు రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ముర్ము రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ధనసరి అనసూయ (సీతక్)క స్వాగతం పలికారు. నగర మేయర్ విజయలక్ష్మి గద్వాల, ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, త్రివిధ దళాలకు చెందిన అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.





## భద్రాద్రి శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి ముహూర్తం ఖరారు

భద్రాచలం,నవంబర్21,(నిజం చెపుతాం) ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యానోత్సవానికి ముహూర్తం "ఖరారైంది. ప్రతి సంవత్సరం భద్రాచలంలో గోదావరి నదీ తీరంలో జరిగే ఇక్ష్వాకు వంశ తిలకుడు, రఘుకుల సోముడైన భద్రాద్రి రాముడి వివాహ మహోత్సవాన్ని వచ్చే ఏడాది (2025) ఏప్రిల్ 6న నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వార్షిక షెడ్యూల్ను గురువారం విడుదల చేసింది. 2025లో ఏప్రిల్ 6వ తేదీన శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా శ్రీ సీతారాములవారి వార్షిక కళ్యాణం జరుపనున్నారు. ఏప్రిల్ 2న ధ్వజపట లేఖనం, 3న గరుడాధివాసం, 4న అగ్ని ప్రతిష్ఠ, 5న ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 6వ తేదీ మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో జానకీరాముల కళ్యాణం, రాత్రి చంద్రప్రభ వాహనంపై అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరువీధి సేవ ఉంటుంది. ఏప్రిల్ 7వ సంవత్సరానికి మహా పట్టాభిషేకం నిర్వహిస్తారు.




## త్వరలో పార్లమెంట్ శీతాకాల భటీ-వక్స్ సహా 18 బిల్లులు రెడీ

ఢీల్లీ,నవంబర్21,(నిజం చెపుతాం) పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు కేంద్రం రంగం సిద్ధం చేస్తోంది. వచ్చే వారం "ప్రారంభమయ్యే ఈ సమావేశాలు వచ్చే నెల వరకూ సాగబోతున్నాయి. ఇందులో పలు కీలక బిల్లుల్ని ప్రవేశపెట్టి ఆమోదించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇందులో కీలకమైన వక్స్ బోర్డు చట్టం సవరణ బిల్లు కూడా ఉంది. ఇప్పటికే జాయింట్ పార్లమెంటరీ కమిటీ అభిప్రాయాలు సేకరించిన ఈ బిల్లుతో పాటు ఇతర బిల్లుల్ని లోక్ సభ, రాజ్యసభలో కేంద్రం ప్రవేశపెట్టబోతోంది.

## రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా నిలిచిపోయిన విద్యుత్...

- కరెంట్ కోతకు అదానీ పవర్, మోదీ పవర్ కారణమన్న రాహుల్ గాంధీ

న్యఢీల్లీ,నవంబర్21,(నిజం చెపుతాం) లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్న మీడియా సమావేశంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఆయన మాట్లాడుతుండగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయన మాట్లాడేందుకు కాసేపు అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత రాహుల్ గాంధీ మాట్లాడుతూ... ప్రస్తుతం ఈ కరెంట్ కోతకు అదానీ పవర్, మోదీ పవర్ కారణమని ఆరోపించారు. రాహుల్ సమావేశంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంపై బీజేపీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. ప్రధాని మోదీ గురించి రాహుల్ గాంధీ అబద్ధాలు చెప్పారని, ఆయన ప్రెస్ మీట్‌లో కాసేపటికే కరెంట్ వచ్చిందని బీజేపీ నేత సంబిత్ పాత్ర గుర్తు చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడుతున్న సమయంలో ఆ పార్టీ నేత జైరాం



రమేశ్ కూడా పక్కనే ఉన్నారని... రాహుల్ ను ఆపలేక ఆయనే విద్యుత్ ప్లగ్‌ను తీసేసి ఉంటారని ఎద్దేవా చేశారు.

## నేరస్తుల రాజకీయ ముసుగును... తొలగిస్తాం: సీఎం చంద్రబాబు

- జగన్ వంటి రాజకీయ నేతను ఇప్పటిదాకా చూడలేదు

అమరావతి,నవంబర్21,(నిజం చెపుతాం) ఏపీ అసెంబ్లీలో ఇవాళ పలు బిల్లులకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. వైసీపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఇష్టానుసారం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవని హెచ్చరించారు. జగన్ వంటి రాజకీయ నేతను ఇప్పటిదాకా చూడలేదని, రాజకీయ ముసుగులోని నేరస్తులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. నేరస్తుల రాజకీయ ముసుగు తొలగిస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇసుక, బియ్యం అక్రమ రవాణా చేసినా పీడీ యాక్ట్ కింద కేసులు పెడతామని హెచ్చరించారు. ఇవాళ మళ్లీ హామీ ఇస్తున్నా... రాష్ట్రంలో శాంతిభద్రతలను



అమలు చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## రఘువంశీ ఏరోస్పేస్ ద్వారా రానున్న మూడేళ్ళలో 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు

- శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లో శంకుస్థాపన చేసిన మంత్రి
- మంత్రి శ్రీధర్ బాబు

శంషాబాద్,నవంబర్21,(నిజం చెపుతాం) రఘువంశీ ఏరోస్పేస్ సంస్థ రానున్న మూడేళ్లలో 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. శంషాబాద్ ఏరో స్పేస్ పార్క్‌లో రఘువంశీ ఏరోస్పేస్ కొత్త కర్మాగార నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎంఎస్‌ఎంఈ విధానం ద్వారా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.



## ఈ నెల 29న తెలంగాణ వ్యాప్తంగా దీక్షా దివస్: కేటీఆర్




- 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారన్న కేటీఆర్
- ఈ దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందన్న కేటీఆర్
- కరీంనగర్‌లో దీక్షా దివస్‌లో పాల్గొననున్న కేటీఆర్

హైదరాబాద్,నవంబర్21,(నిజం చెపుతాం) ఈ నెల 29న తెలంగాణలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తాను కరీంనగర్‌లో జరిగే దీక్షా దివస్‌లో పాల్గొంటానని వెల్లడించారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివస్ నిలుస్తుందన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి తెలంగాణ రాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందన్నారు. ఈ దీక్షా యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటించేలా చేసిందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై పరువు నష్టం కేసు...

- ఎన్నికల ప్రచారంలో రిజర్వేషన్లు ఎత్తేస్తారని ప్రచారం చేశారని పిటిషన్
- పరువు నష్టం కేసు వేసిన బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు




హైదరాబాద్,నవంబర్21,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌పై ఈరోజు నాంపల్లి హైకోర్టులో విచారణ జరిగింది. బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లను ఎత్తేస్తారని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు వెళ్లారు. సీఎంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆ పిటిషన్?లో కోరారు. ఈ నేపథ్యంలో ఈరోజు వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

## ఢిల్లీలో వాయు కాలుష్యం ఎఫెక్ట్..

- ఉద్యోగులకు కేంద్రం కీలక సూచనలు

ఢీల్లీ,నవంబర్21,(నిజం చెపుతాం) ఢిల్లీ దేశ రాజధాని నగరంలో వాయు కాలుష్యం తీవ్రత కొనసాగుతోంది. గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు షిఫ్టుల్లో పనిచేసే ఉద్యోగులకు సమయం విషయంలో వెసులుబాటు కల్పించింది. వాహనాల నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది పూల్ వెహికల్ విధానాన్ని అనుసరించాలని కోరింది. అలాగే, ప్రజా రవాణాను వినియోగించాలని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వశాఖ సూచించింది.



# ఓగోటి దివ్య పై చదువుల కోసం20 వేలు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



ఎమ్మెల్యే మందుల. సామేలు

తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 21 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపాడ్ గ్రామనికి చెందిన ఓగోటి దివ్య తండ్రి లింగయ్య, కూతురు కి పైచదువుల కొరకు 20,000/- రుపాయలుఆర్థికసాయంఅందజేసినతుంగతుర్తిశాసనసభ్యులు మందుల సామేలు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో చదువుకునే పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టుతున్న ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు.

# టీజేఏ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ప్రారంభం




హుజూర్ నగర్ నవంబర్ 21 నిజం చెపుతాం

శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్డీవో శ్రీనివాసులు

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఇందిరా చౌక్ వద్ద తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎన్.యు.జే(ఐ) మాజీ జాతీయ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, టిజేఏ రాష్ట్రఅధ్యక్షులు రమణారావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, టిజేఏ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావుల ఆదేశాల మేరకు

తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ (టీజేఏ) జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో గురువారం ముఖ్య అతిథి హుజూర్ నగర్ ఆర్డివో శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సైదా కమిటీ సభ్యులతో కలిసి ఆర్డీవోను శాలువాతో సత్కరించారు.

అనంతరం టీజేఏ జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా జర్నలిస్టులు పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రెస్ క్లబ్ లో తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర చారి, టీజేఏ జర్నలిస్టులు షేక్ నవాబ్ జాని,నందిగామ నాగేందర్, మహమ్మద్ యాసిన్ బాబా,షేక్ జానిపాషా, షేక్ రహీం మౌలానా, మహమ్మద్ ఖయ్యూమ్, షేక్ నయీమ్, కొత్తపల్లి మధుసూదన్,పెందుర్తి సతీష్, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి



మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి

హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం

స్థానిక హుజూర్నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి ప్రతిభాపాటవ పరీక్షలు జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జయవాని దేవి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని నిరూపితమైనటువంటి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులను కోరారు. అనంతరం జిల్లా స్థాయికి ఎంపిక కాబడినటువంటి పాఠశాలల విద్యార్థులకు మెమెంటోలను మరియు ఈ పరీక్షలో పాల్గొన్నటువంటి విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు గ్రామీణ వ్యవసాయ



%గరిడేపల్లి ప్రతినిధి నవంబర్ 21 నిజం చెప్పుతాం:

సస్యరక్షణ చర్యలు పాటించి నాణ్యమైన దిగుబడులు సాధించాలని గడ్డిపల్లి కెవికె సస్యరక్షణ గృహ విజ్ఞాన శాస్త్రవేత్తలు డి అదర్స్, ఎన్ సుగంధి, అన్నారు కే వి కే లో శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల ఎ జి బిఎస్సి విద్యార్థినీలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో మండలంలోని గడ్డిపల్లి శ్రీమాతా అరవింద దేవాలయం ముందు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు వ్యవసాయ, అనుబంధ రంగాలు, గ్రామంలో ఉన్న వనరులపై విద్యార్థినిలు అధ్యయనం చేసి అనంతరం గ్రామ విశ్లేషణ పటం రూపొందించి గ్రామస్తులకు వివరించారు విత్తనాల ఎంపిక, వివిధ పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో మెరుగైన ఫలితాల కోసం ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబించాల నీ సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎఫ్ఎస్‌సీఎస్ కార్యదర్శి సైదయ్య, కేవీకే ప్రోగ్రామ్ అసిస్టెంట్ డి. ఆదర్శ (సస్య రక్షణ విభాగం), ఎస్. సుగంధి (గృహ విజ్ఞాన శాస్త్రం), అలాగే కేవీకే ప్రోగ్రామ్ అసిస్టెంట్లు ఏ. నరేష్, ఎ. కిరణ్ (మట్టి శాస్త్రం), గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదా, మరియు గ్రామ రైతులు: బి. రమేష్, బి. వేను గోపాల్, ఎ. వెంకటేష్, ఎం. శ్రీనివాస్, రామ్ రెడ్డి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీలు

జి. అనిత, డి. అన్మిషా,సిహెచ్. వర్షిత,ఈ. అశ్విని, ఎస్. దీక్షిత, జి. దివ్య, జి. లావణ్య, డి. నేహ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం





దాత కొండవీటి సాంబశివరావు నాగలక్ష్మి

కోదాడ, నవంబర్ 21 (నిజం చెపుతాం)

కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో ఈరోజు అన్నదాత కొండవీటి సాంబశివరావు నాగలక్ష్మి వారి కుమారులు సుబ్బారావు కోటేశ్వరరావు ఈరోజు అన్నదాన కార్యక్రమం అయ్యప్ప భక్తులకు నిర్వహించారు ఇట్టి అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో నలభై ఒక్క రోజు దీక్ష లో స్వాములు నియమాలతో అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించడం ఎంతో గొప్ప అదృష్టం అన్నారు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడం పుణ్యకార్యం అన్నారు ఈరోజు అన్నదానం నిర్వహిస్తున్న కొండవీటి సాంబశివరావు నాగలక్ష్మి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు ఇట్టి అన్నదాన కార్యక్రమంలో దేవాలయ కార్యదర్శి చల్లా రామ్మూర్తి సహాయ కార్యదర్శి సురభి నరసయ్య రావెళ్ళ కృష్ణారావు, గురుస్వాములు శివ, గురు స్వామి ఇదిలాపురం శీను గురు స్వామి డైరెక్టర్లు స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తులం బంగారం- పెంచిన పింఛన్లు - 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 2500 ఎప్పుడిస్తారు?



బిట్టు నాగేశ్వరరావు

పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 21 నిజం చెబుతాం:

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు ఎప్పుడు అమలు చేస్తుందని తెలంగాణ వికాస్ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు గురువారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో అన్నారు వివాహం జరిగిన ప్రతి మహిళకు లక్ష రూపాయల తో పాటు తులం బంగారం వితంతువుల, వికలాంగుల చేనేత కార్మికుల గీతా కార్మికుల పలు వృత్తులలో పింఛన్ తీసుకుంటున్న వృద్ధులకు 2000 నుండి 4000 వికలాంగులకు 4000 నుండి 6000 పింఛను ఎప్పుడు ఇస్తారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా పెళ్లిళ్లు చేసుకున్న ఆడపడుచులు లక్షల మంది ఉన్నారని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో కుటుంబంలో ముసలయ్యకు ముసలమ్మకు పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చిందని ఆయన అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు....

# విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకత చెకుముకి పోటీలతో సాధ్యం



తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 21 నిజం చెపుతాం

విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి వారిలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడానికి చెకుముకి టాలెంట్ ఎంతో దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు ప్రజల్లో శాస్త్ర సాంకేతిక విప్లవానికి బాటలు వేస్తూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్ ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఏకైక సంస్థ జన విజ్ఞాన వేదిక అన్నారు. విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించి బావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజంలో శాస్త్ర ప్రచారం శాస్త్ర దృక్పథం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి బాల్యం నుంచే విద్యార్థుల్లో మూఢనమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. మండల స్థాయి ప్రతిభా పరీక్షలకు 17 పాఠశాలల నుండి 51 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.ప్రైవేటు పాఠశాలల విభాగంలో శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం,ప్రభుత్వ పాఠశాలల తెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ అన్నారం ప్రథమ స్థానం వెంపటి ద్వితీయ స్థానం ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పిహెచ్ఎస్ తుంగతుర్తి ప్రథమ స్థానం గొట్టిపర్తి ద్వితీయ స్థానం గురుకుల విభాగంలో టిజీఆర్ఎస్ బాలుర గురుకుల పాఠశాల ప్రథమ స్థానం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు.వీరికి మండల కేంద్రంలోని మణికంఠ బుక్ స్టాల్ యజమాని తొట్ల సుధాకర్ బహుమతులు ప్రధానం చేయగా వాటిని మండల విద్యాశాఖ అధికారి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు

.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెకుముకి కన్వీనర్ ఎడ్ల గోపయ్య మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

# హలో మాదిగ చలో సూర్యాపేట




పెన్ పహాడ్ నవంబర్ 21 నిజం చెబుతాం:

టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిర్పనోళ్ళ బాల్ రాజ్ మాదిగ నాయకత్వంలో

తేదీ 21-11-2024 నాడు పెన్ పహాడ్ మండలం దూపాడు గ్రామంలో కరపత్రం విడుదల చేయడంజరిగిందిసూర్యాపేటలో తేదీ 26 -11 -2024 న జమ్మిగడ్డ సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగే ధర్మం గెలిచిన విజయోత్సవ సభను విజయవంతం చెయ్యాలని కరపత్రం విడుదల చేయడం జరిగినది ఈ సభకు సూర్యాపేట జిల్లాలోని మాదిగ మాదిగ ఉపకులాలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఒగ్గు వెంకన్న మాదిగ జిల్లా కార్యదర్శి మామిడి సైదులు మాదిగ పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఒగ్గు దేవయ్య మాదిగ పాల్గొన్నారు టి ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారులు గుగ్గిళ్ళ సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో గ్రామ టి.ఎమ్ఆర్పిఎస్ కమిటీ నీ వేయడం జరిగినది దూపాడు గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుగ్గిళ్ళ పెద్ద హుస్సేన్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా పల్లెటి వెంకన్న జిల్లా మహిళా నాయకురాలు మాతంగి కలమ్మ వికలాంగుల హక్కుల జిల్లా నాయకులు మాతంగి వెంకన్న మాదిగ నాయకులు గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్ మేకల నాగమ్మ కత్తి సుజాత నన్నపంగి మాధవి కత్తి రేణుక పాల్గొన్నారు

# యువత వ్యాపార రంగంలో స్వయంకృషితో ఎదగాలి




టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

కోదాడ, నవంబర్ 21 (నిజం చెపుతాం)

యువత వ్యాపార రంగంలో స్వయంకృషితో ఎదగాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీలటిపిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో దేవరపల్లి నాగిరెడ్డి కాంప్లెక్స్ లో విజయ హాస్టల్ అండ్ మెస్ ను గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాల కు బానిసై చెడు దోవ పడుతున్నారని స్వయం ఉపాధితో వ్యాపార రంగంలో రాణించొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో , చింతకుంట్ల మంగమణి, దేవరపల్లి మల్లేశ్వరి, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, న్యాయవాది కొండల్ రెడ్డి, రావెళ్ల కృష్ణారావు వేమూరి విద్యాసాగర్ చింత బాబు మాదిగ పి తిరపయ్య నిర్వాహకులు శిల్పి సుధాకర్, నాగార్జున, ధావల్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారంలో పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం




పెన్ పహాడ్ నవంబర్ 21 నిజం చెబుతాం:

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం లొ జిల్లా పశు గణభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ వారి సహకారం తో పశు గర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించటం జరిగింది .. ఈ శిబిరంలో 14ఎదకు రాని, 16 ఎదకు వచ్చి గర్భం దాల్చని పశువులని నిపుణులు అయినా పశు వైద్యుల చే పరీక్షించి చికిత్స చేయడం జరిగింది ఈ కార్యక్రమం లొ పెనపహాడ్ పశు వైద్య అధికారి డా. ఆనంతుల వెంకన్న, అనంతారం పశు గణధికారి షేక్ సత్తార్, అనాజీపురం పశు వైద్య సహాయకులు డి. రవి , గోపాలమిత్రలు వెంకన్న , మహబూబ్ అలీ, నగేష్, పాల్గొన్నారు.

## మొబైల్ సైన్స్ లేబలి లాబరేటరీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 21 నిజం చెపుతాం

సువెన్ ఫార్మాసూటికల్ సహకారంతో అగస్త్య ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మొబైల్ సైన్స్ లాబరేటరీని ఏర్పాటుచేసి నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగాలు, మానవ శరీర భాగాలు అవి పని చేసే విధానాలు, ఆ పనితీరు కుంటపడినట్లయితే దారి తీసి అనర్థాలు, వ్యాధులు, పర్యావరణ పరిరక్షణ, ముఖ్యమైనవి సైన్స్ ప్రయోగాల రూపంలో తెలియజేయడం జరిగింది మరియు యాక్టివ్ లెర్నింగ్ బుక్స్ కూడా అగస్త్య ఫౌండేషన్ బృందం తుంగతుర్తి ఎంఈఓ లింగయ్య ఆధ్వర్యంలో వెలుగు పల్లి జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉషా మేడం వారి స్టాఫ్ అందరూ కలిసి విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది.మేము అడగగానే పంపించినందుకు సువెన్ ఫార్మాసిటికల్ ఏబీపీ రమేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం

చౌటుప్పల్,నవంబర్ 21(నిజం చెపుతాం):

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనం వద్ద జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంజయ్ బాబు ముదిరాజ్ మాట్లాడుతూ వెనుకబడిన ముదిరాజ్ జాతిని ముందుకు నడిపించడం కోసం యువతరాన్ని అభ్యుదయ మార్గంలోనికి తీసుకురావడం కోసం నిరంతరం పాటుపడతానని, మత్స్యకారుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా తోడ్పాటు అందించి విద్యా,ఉద్యోగం మరియు మనకు రావలసిన న్యాయపరమైన హక్కుల కోసం,రాజ్యాధికార రిజర్వేషన్ల కోసం ముదిరాజులను బీసీ డీ గ్రూపు నుండి బిసి ఏ గ్రూపులోనికి మార్చుటకు నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పాశం కృష్ణయ్య ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి పాశం రఘుపతి ముదిరాజ్, మాజీ కార్యదర్శి పాశం శ్రీనివాస్ ముదిరాజ్, డైరెక్టర్లు పాశం లింగస్వామి ముదిరాజ్, పాశం యుగంధర్ ముదిరాజ్,పాశం శ్రీను ముదిరాజ్,పాశం జంగయ్య ముదిరాజ్, పాశం రాజు ముదిరాజ్, సభ్యులు పాశం అంజయ్య ముదిరాజ్, పాశం మహేష్ ముదిరాజ్,పాశం వెంకటేశం ముదిరాజ్, జనమోని శ్రీను ముదిరాజ్,మన్యం శంకర్ ముదిరాజ్,పాశం రాజేష్ ముదిరాజ్,పాశం నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ చెబుత్రలో భాగంగా రాత్రిపూట ఆకస్మిక తనిఖీలు ..26 వాహనాలు, 32 మంది వ్యక్తుల అదుపు లోకి



మిర్యాలగూడ నవంబర్ 21 (నిజం న్యూస్)

ఆపరేషన్ చెబుత్రలో భాగంగా మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు నిన్న అర్ధరాత్రి, అనగా 2024 నవంబర్ 21న, మిర్యాలగూడ పట్టణంలో పలు ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రాత్రిపూట కారణం లేకుండా రోడ్డుపై తిరుగుతున్న 26 వాహనాలు మరియు 32 మంది వ్యక్తులను పట్టుకొని పి.యస్‌కు తరలించారు.వాహనాల పత్రాలను పరిశీలించిన తరువాత సరైన డాక్యుమెంట్లు లేకపోవడంతో చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అదనంగా, పట్టుబడ్డ వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, రాత్రిపూట మరోసారి రోడ్డుపై కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, వారిని బైండోవర్లతో విడిచిపెట్టారు. ఈ ఆపరేషన్‌లో మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. నాగార్జున, సబ్ ఇన్‌స్పెక్టర్లు బి. సుధీర్ కుమార్, బి. రాంబాబు, శ్రీనివాస్ లు మరియు వారి సిబ్బంది భాగస్వామ్యం అయ్యారు.సంతకం:ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌మిర్యాలగూడ టూ టౌన్ పి.యస్

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్స్ నిరసన



మిర్యాలగూడ నవంబర్ 21 (నిజం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుంచి బైకాట్ చేసి బయటికి వచ్చి నిరసన చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ .. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ చైర్మన్ గత 15 సంవత్సరాలుగా మున్సిపల్ కజానా దోచుకొని ఎన్నో అవినీతి పనులు చేసి ఈరోజు డ్రామాలు ఆడుతున్నారు అంటూ విమర్శలు... దొంగనే, దొంగ దొంగ అని అరవడం ఏంటి అని ప్రశ్నించారు ... తానే అక్రమ కట్టడాలకు పాల్పడి తానే గత కొన్ని సంవత్సరాలుగా కమిషన్లు తింటూ ఎప్పుడు ఆర్టిఐ లో ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ కండువా మార్చి మరల దొచ్చుకోవాలి అని చూస్తున్న చైర్మన్ కి కాంగ్రెస్ పార్టీలో బహిష్కరించడంతో కొత్త డ్రామాని తెరపైకి తెచ్చి ప్రజలను, అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని అన్నారు... చైర్మన్ కమిషన్లు కావాలన్న ప్రతీ సారి ఇలా మున్సిపల్ కాంప్లెక్స్ లో టెండర్స్ అంటూ షాప్స్ వారిని బ్లాక్ మెయిల్ చేసి వారి నుంచి డబ్బులు వసూలు చేయడం చైర్మన్ కు ఎన్నో సంవత్సరాల నుంచి అనుభవం అని అన్నారు..ఇలాంటి అవినీతి పరులను మా కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వము అంటూ నినాదాలు చేసారు..

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి..ఎస్సై. వీరశేఖర్



తిరుమలగిరి (సాగర్) నవంబర్ 21(నిజం న్యూస్)

విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని స్థానిక ఎస్సై వీరశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి పోటీలను మండల విద్యాధికారి శ్రీనివాస్ తో కలసి ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలో కూడా మంత్ర తంత్రాలను నమ్ముతూ బాణామతి చేతబడుల పట్ల ఆకర్షితులవుతున్నారని అటువంటి ఏవి ఉండవని అవన్నీ నిరాధారమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో చదువుతూ లక్ష్యం వైపు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే.శ్రీనివాస్, చెకుముకి కన్వీనర్ వంగూరి శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక జిల్లా పూర్వ కార్యదర్శి అమరయ్య, హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం ఆకురాతి అమృతయ్య, జార్జ్, వినయ్ కుమార్, భాను నాయక్ కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి కవిత, రాజశేఖర్ రెడ్డి, మల్లయ్య,విజయ్ కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ మీడియం విభాగం నందు జెడ్పిహెచ్ఎస్ తిరుమలగిరి, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం తిరుమలగిరి, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో గ్రేట్ వే పాఠశాల, ప్రభుత్వ తెలుగు మీడియం విభాగం నందు జడ్పీహెచ్ఎస్ నేతపురం విద్యార్థులు జిల్లా స్థాయి చెకింగ్ పోటీలకు అర్హత సాధించారని నిర్వాహకులు తెలిపారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీ సమావేశం ఉత్కంఠభరితం - చట్టరీత్యా చర్యలు డిమాండ్ చేసిన బీజేపీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి



మిర్యాలగూడ నవంబర్ 21 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మున్సిపాలిటీ సాధారణ సమావేశం నేడు జరుగవలసి ఉండగా, ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సి ఉండగా, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించడం విడ్డురంగా మారింది. ప్రజల సమస్యలను పక్కకు పెట్టి రాజకీయ దూషణలకు దిగడం తీవ్ర విమర్శలకు గురైంది. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి మాట్లాడుతూ, "పట్టణంలో అధికార పార్టీ నేతలు ఎమ్మెల్యే అండతో భూకబ్జాలు, అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి చర్యలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా, ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ షాపుల టెండర్ల విషయంలో బీజేపీ పార్టీ తగిన అండదండలు అందించి పోరాటం చేస్తుంది," అని తెలిపారు. తదుపరి, పట్టణ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా కలిసి పనిచేయాలని, ప్రజా సమస్యలను పక్కనపెట్టకుండా శ్రేయస్కర నిర్ణయాలు తీసుకోవాలని ఆమె సూచించారు. "కబ్జాదారులను ప్రోత్సహించకుండా, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలి. ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి," అని రమాదేవి గారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అధికార పార్టీ వైఖరిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ నాయకత్వం పట్టణ సమస్యలపై పోరాడుతుందని, ప్రజలకు న్యాయం చేయడం కోసం ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చింది.

## గోళ్ళ గంగరాజు కూతురి వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



వేములపల్లి నవంబర్ 21 (నిజం న్యూస్)

వేములపల్లి గ్రామానికి చెందిన గోళ్ళ గంగరాజు కూతురి వివాహం మిర్యాలగూడ పట్టణంలోని నందిపహాడ్ శ్రీమన్నారాయణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రజాప్రతినిధులతో కలిసి హాజరై, నవ దంపతులను ఆశీర్వదించారు.వారి వెంట వేములపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఉద్యమ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, లింగారెడ్డి, అలాగే గోళ్ళ గంగరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం: ముదిరాజ్ జెండా ఆవిష్కరణ



మిర్యాలగూడ నవంబర్ 21 (నిజం న్యూస్)

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిబాపూలే భవనంలో ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. "పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా - ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెండా" నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముదిరాజ్ నియోజకవర్గ ఇన్చార్జి అవధారపు మురళి ముదిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముదిరాజ్ మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా సైదులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేపట్టారు.

కోలా సైదులు మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల్లో ముదిరాజ్ సంఘం సాధించిన విజయాలను వివరించారు. ముఖ్యంగా:కోకాపేటలో 5 ఎకరాల స్థలంలో 300 కోట్ల విలువైన ముదిరాజ్ భవన నిర్మాణం.బీసీ-డి నుంచి బీసీ-ఎకు మార్పు కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు.1000 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో మత్స్యకారుల పథకాలు.

మత్స్యకారులకు సబ్సిడీ, బీమా రుసుము పెంపు వంటి అనేక చట్టబద్ధ నిర్ణయాలు.

డిమాండ్లు:1. బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంపు.2. ముదిరాజులను బీసీ-ఎకు చేర్చడం.3. ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీకి రూ. 1000 కోట్లు కేటాయింపు.

4. చెరువులపై మత్స్య సంపద హక్కుల కోసం చట్టబద్ధ ప్రక్రియ.5. మత్స్యకార ఫెడరేషన్ ఎన్నికలు నిర్వహణ.6. మత్స్యకారుల సంక్షేమానికి రూ. 3000 కోట్ల నిధుల కేటాయింపు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బంటు సైదులు, బీసీ జేఏసీ కన్వీనర్ దాసరాజు జయరాజు, ఇతర ప్రముఖులు, సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్ జీవన్ రెడ్డి,నీ పద్ధతి మార్చుకో

### తీవ్రంగా హెచ్చరించిన ఎస్కే బడే సాబ్



సమస్థాన్ నారాయణపురం,నవంబర్ 21,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో ఐఎన్టీయూసీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మాట్లాడుతూ కొన్ని రోజుల నుండి వివిధ పత్రికలలో తన మీద ఆరోపణలు చేస్తున్న ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుడిగు జీవన్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారు అని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రజల్లో తీసుకుపోవాల్సింది మరిచి కార్మిక కర్షక సమస్యలు గాలికి వదిలేసి అవగాహన లేకుండా మాట్లాడం తగదన్నారు.జీవన్ రెడ్డి మీకు జిల్లా పదవి ఎట్లా వచ్చిందో నాకు తెలుసు,గతంలో ఐ ఎన్ టి సి జిల్లా సీనియర్ చాంద్ ఖాన్ మైనార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఐ ఎన్ టి సి పేరు ఉదయం ప్రకటిస్తే,సాయంత్రంలోపే మీ పేరు ఎలా వచ్చిందొ నాకు తెలుసు జిల్లా నాయకులు మండల అధ్యక్షులతో కలిసి అతి త్వరలో జాతీయ అధ్యక్షుడు జి,సంజీవరెడ్డి రాష్ట్ర నాయకులు ఎర్రగాని నాగన్న గౌడ్ మరియు ఆర్ డి చంద్రశేఖర్ ని కలిసి పిర్యాదు చేస్తాను అన్నారు.కబర్ధార్ జీవన్ రెడ్డి మైనారిటీ నాయకులను అనగతొక్కాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని హెచ్చరించడం జరిగింది.

## సర్ సివి రామన్ విద్యార్థులకు స్ఫూర్తిదాయకం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 21 (నిజం న్యూస్)

పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని నేతాజీ హైస్కూల్లో ఈరోజు ప్రముఖ సైంటిస్ట్, నోబెల్ బహుమతి గ్రహీత భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ గారి వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్,, విద్యార్థులకు వారు కనుగొన్న ఎక్స్రే కిరణాల గురించి గురించి వివరించారు. సమాజం కోసం చేసిన ప్రయోగాలు, ప్రజల మధ్య చైతన్యం కలిగించే విధానాలను ఆయన స్పష్టంగా తెలియజేశారు.విశిష్ట అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్ పాల్గొని, వారికి 1930లో నోబెల్ బహుమతి వచ్చిందని విద్యార్థులకు తెలియజేశారు ఆయన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన ఫిబ్రవరి 28 తారీకున జాతీయ సైన్స్ దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించింది. 1954లో భారత ప్రభుత్వం భారతరత్న అవార్డుచే సత్కరించింది

అదనపు కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమ్లా, నూరి అలివేలు, సునీత, కళ్యాణి, జబీన్, నందిని మరియు పలు తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో జాతీయ భావన, సాంప్రదాయ స్ఫూర్తి పెంపొందించేందుకు దోహదపడినట్టు ఏర్పాట్లు చేశారు.

## యర్కచర్ల వెంకన్న కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న నల్లమోతు భాస్కర్ రావు

వేములపల్లి నవంబర్ 21 (నిజం న్యూస్)

వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన యర్కచర్ల వెంకన్న కుమారుడి వివాహం ఈ రోజు వారి స్వగృహంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఈ వివాహ వేడుకకు హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఉద్యమ నాయకులు, మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, పేరాల కృపాకర్ రావు, వల్లంపట్ల పోషయ్య, మేక దేవరాజ్, మేక రవి, వల్లంపట్ల భరత్, కోల పాపయ్య, మేకల వెంకన్న, బంటు వెంకన్న, యర్కచర్ల నర్సయ్య, తక్కెళ్లపల్లి శ్యామ్, వల్లంపట్ల ప్రవీణ్, గంట దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడకి మెడికల్ కళాశాల మంజూరు చేయాలి..





## త్వరలోనే ఏరియా ఆసుపత్రిలో 15 లక్షలతో మౌలిక వసతుల ఏర్పాటుకు ఎమ్మెల్యే సంకల్పం

మిర్యాలగూడ, నవంబర్ 21 (నిజం న్యూస్). ఈ రోజు మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో కొత్తగా 5 డయాలసిస్ మిషన్స్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మరియు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించేందుకు మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రిలాగా తీర్చిదిద్దాలని మా లక్ష్యం. ఇదివరకు ఉన్న 5 డయాలసిస్ మిషన్స్ సరిపోక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. అందుకే కొత్త 5 డయాలసిస్ మిషన్స్ ఏర్పాటు చేశాం," అని అన్నారు. హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ డయాలసిస్ మిషన్స్ కోసం నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "అతి త్వరలోనే మిర్యాలగూడ ఆసుపత్రిలో కావాల్సిన అన్ని మౌలిక వసతులు దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నాం," అని బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మరియు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, "పార్లమెంట్ సమావేశాలు పూర్తయిన తర్వాత స్థానిక శాసనసభ్యులతో కలిసి ఆసుపత్రి అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు చేస్తాం," అని పేర్కొన్నారు. "ఇక్కడ ఇండస్ట్రీస్ అధికంగా ఉన్నందున, మిర్యాలగూడలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాము," అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ అర్ బ్రదర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఎ.జి.పి. సత్యనారాయణ గారి కుమార్తె ఎంగేజ్ మెంట్ లో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ నవంబర్ 21 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని టి ఎన్ ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో మిర్యాలగూడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ మాజీ ఎ.జి.పి. ఉన్నం సత్యనారాయణ గారి కుమార్తె ఎంగేజ్ మెంట్ వేడుక వైభవంగా జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గౌరవ శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారు, తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో వేములపల్లి పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి మరియు భాస్కర్ రావు గారి తనయులు నల్లమోతు చైతన్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుక ప్రత్యేకంగా కుటుంబ బంధువులు, మిత్రులు, పరిచయులను సుముఖంగా ఆకర్షించి, ఆప్యాయంగా జరగడం విశేషం.

## అరుణతార కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి చిరస్మరణీయులు



ఆలేరు నవంబర్ 21 (నిజం చెపుతాం)

సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ

విప్లవోద్యమ అరుణతార పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి చిరస్మరణీయుడని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి మరియు భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్ లు కొనియాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో కామ్రేడు ధర్మ విఠల్ రెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా అమరుల స్థూపం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడాల సోమయ్య ఎగురవేసి రెండు నిమిషాలు అమరులకు మౌనం పాటించి వారికి నివాళులర్పించడం జరిగింది. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి జనార్ధన్ లు మాట్లాడుతూ దోపిడీ అసమానతలకు వ్యతిరేకంగా బడా బురుజువా భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా గ్రామంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జీతగాళ్ల సంఘాలు ఏర్పాటుచేసి పేదల గుండెల్లో నిలిచాడని కొనియాడారు కొలనుపాక గ్రామ సర్పంచ్ గా ఆలేరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ప్రజలకు సేవ చేశాడు జీవినించినంత కాలం నిస్వార్ధంగా ప్రజల కోసమే పోరాడాడని అన్నారు. అవినీతిపరుల అరాచకాలు సాగవని కొంతమంది ప్రజా వ్యతిరేకులు కామ్రేడ్ ధర్మ విఠల్రెడ్డిని వాడికి పేరుతో కిరాత కంగా 1991 నవంబర్ 21 నా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. భౌతికంగా లేకపోయినప్పటికీ విప్లవ పోరాటాలలో ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాడని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంలో అంతర్యం ఏమిటో రేవంత్ పునరాలోచించుకోవాలని హితువు తెలిపారు. కావున ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభకు గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు,పిడిఎఫ్ జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్,రాచకొండ ఉదయ్,నేరేడు స్వామి,మామిడాల బాల మల్లేష్,ఎర్రంబెల్లి ఐలయ్య,బర్మా బాబు ఆర్రెడీ బార్రెడ్డి ఎర్ర మల్లేష్ వంగాలనరసింహారెడ్డి,చిరబోయి కొమురయ్య,మామిడాల రాజు,కొంగరి సాయిరాం,గడ్డం మల్లేష్,పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్...



తుర్కపల్లి,నవంబర్ 21(నిజం చెపుతాం) :

మోడల్ స్కూల్ ను మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. మండలం లో రాంపూర్ తండాలో మోడల్ స్కూల్ మధ్యాహ్నం భోజనం నాణ్యత, హాస్టల్ లో సరుకులు,కూరగాయలు మరియు రేషన్ సరుకులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తరగతి పరిశీలన, ఇంటర్మీడియట్ విద్యార్థుల తో సమావేశం ఏర్పాటు చేసి సిలబస్, ప్రాక్టికల్స్, స్టడీ అవర్స్ మొదలైన విషయాలు చర్చించిన అనంతరం టీచర్స్ తో సమావేశమై 10 తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ మంజరి, రవికుమార్, రాము, ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు మహేష్, నవీన్, సునీత, సత్యా సిద్ధార్థ ని, కార్తీక్, చంద్రారెడ్డి, మధు లు పాల్గొన్నారు.

## ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి



లి ముత్తిరెడ్డిగూడెంలో ఘనంగా మత్స్య ప్రపంచ కార్మికుల దినోత్సవం - జెండా ఆవిష్కరణ

మోటకొండూరు: నవంబర్ 21(నిజం చెపుతాం)

ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం ముత్తిరెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు జొరుక ఎల్లేష్ ముదిరాజ్,నాయకులు గుర్రాల రవి ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం,తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముదిరాజ్ కులస్తులను బిసీ-డీలో చేర్చడంతో వారు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడి అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. వెంటనే బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలని కోరారు. ముదిరాజ్ కులస్తులంతా ఆర్థికంగా రాజకీయంగా బలపడాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు అన్ని గ్రామాల్లో తమ సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలన్నీ ముదిరాజులని ఓటు బ్యాంక్ గా మాత్రమె బావిస్తున్నాయని సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముదిరాజు కులస్తుల ఆర్థిక,సామాజిక,రాజకీయ ఎదుగుదల కోసం ప్రత్యేక చట్టాలు,పథకాలు తీసుకురావాలని లేనిచో రానున్న రోజుల్లో ముదిరాజు కులస్తులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు గుర్రాల కిష్టయ్య,గౌరవ అధ్యక్షులు గుర్రాల రామకృష్ణ,గుర్రాల రవి, ఉపాధ్యక్షులు గుర్రాల పాండు,ప్రధాన కార్యదర్శి గంగరబోయిన రమేష్, యువజన విభాగం అధ్యక్షులు రాజబోయిన రంజిత్,నాయకులు నీల రాజు,గుర్రాల పరమేష్, గుర్రాల శ్రీను,గుర్రాల నరసింహ,ఈర్ల జహంగీర్,గంగరబోయిన చంద్రయ్య,అన్నెబోయిన నరసయ్య,అన్నెబోయిన నాగయ్య,మంత్రి నరసింహ,గుర్రాల బాలయ్య,గుర్రాల లక్ష్మయ్య,గుర్రాల వెంకన్న,అన్నెబోయిన కనకయ్య,రాజబోయిన మైసయ్య,రాపాక వెంకన్న,పసుల నరసింహ,గంగరబోయిన ఎల్లయ్య,సోప్పరి నరసింహ,సొప్పరి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ



వలిగొండ నవంబర్ 21 (నిజం చెపుతాం)

ప్రపంచ మత్స్య సంపద దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామశాఖ అధ్యక్షులు గుర్రాల రాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన తెలిపారు. అంతకుముందు గ్రామంలో ముదిరాజ్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నిమ్మల సురేష్, గన్నేబోయిన మల్లేశం, మంత్రి కాశయ్య, బత్తెపు శ్రీను, నిమ్మల అశోక్, మారబోయిన శంకరయ్య, దుడ్డు చంద్రం, పిట్టల లక్ష్మయ్య, బుంగమట్ల రాములు, మారబోయిన అంజయ్య, చెవ్వ చెన్నయ్య, దాసబోయిన పెద్దలు, బొల్లెబోయిన మధు, దుడ్డు గణేష్, దుడ్డు నవీన్, బుంగపట్ల వెంకట్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, మారబోయిన పరశురాములు, నిమ్మల శేఖర్, దుడ్డు ఆంజనేయులు, చెవ్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 21, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం వెంకం బావి తండా,కి చెందిన కరెంటోత్ శుక్రు నాయక్,బుజ్జి, కరంటోత్ రమేష్,సుశీల గృహప్రవేశ కార్యక్రమం చౌటుప్పల్ లోని హనుమాన్ నగర్ జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సతీష్,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,పానుగోతు బాలునాయక్,ఈనాడు విలేఖరి కొండ శ్రీను గౌడ్,మందుగుల దానయ్య,గునిగంటి రాజు,ఉప్పల నాగరాజు,కొండ నవీన్ గౌడ్,పానుగోతు గోపీ నాయక్,బంధుమిత్రులు బొమ్మగోని వెంకటేష్ కరెంటో తు రాజు,కిషన్,పానుగోతు రాజు తదితరులు పాల్గొన్నారు.


## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మీద ఉన్న శ్రద్ధ బీసీలపై లేకపాయె మన ప్రధాని మోడీ గారికి అని ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ నవంబర్ 21 (నిజం న్యూస్)



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మీద ఉన్న శ్రద్ధ బీసీ రిజర్వేషన్ల పెంపు మీద లేకపాయె నేనూ బీసీ ప్రధానిని అని చెప్పుకునే నరేంద్ర మోదీకి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు. చరిత్రలో మొదటిసారిగా ఉన్న జనాభా కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని లింగంగౌడ్ అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్న పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే ఎలాంటి అధ్యయనం లేకుండా ఈడబ్ల్యూఎస్ పేరు మీద అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచమని అడిగితే మీరు ఎంత శాతమని ?? మీకు ఏ లెక్కలున్నాయని అడుగుతున్న కేంద్ర ప్రభుత్వం మరి ఇప్పుడు ఏ లెక్కలున్నాయని అగ్రవర్ణాలకు ఒక్క రోజునే రాత్రికి రాత్రే 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని లింగంగౌడ్ ప్రశ్నించారు. బీసీలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు

## స్వామివారి సేవలో రాచకొండ పోలీస్ కమిషనర్



యాదగిరిగుట్ట,నవంబర్21(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని గురువారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధానాలయంలో స్వయంభులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు. కమిషనర్ తో పాటు యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి సహాయం

21



నవంబర్( నిజం చెప్తాం )కీర్తిశేషులు వీపూరి సరస్వతి మరియు వీపురి విద్యా భారతి జ్ఞాపకార్థకంగా జాతీయ మానవ హక్కుల మండలి

ఆధ్వర్యంలోశాలిగౌరారాం మండల మా గ్రామము ఎస్జీ కొత్తపెల్లి లొ నిరుపేద అమ్మాయి పెళ్లి సమయంలో దాతలు రివైవ్ హ స్పటల్ నకిరేకల్ గారు మరియు మండల లీడర్ తక్కలపాడు గ్రామస్తులు కట్టంగూర్ సురేందర్ రెడ్డి గారి ఆర్థిక సాయంతో5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగినది మరియు వృద్ధులకు 30 మందికి స్నాక్స్ బిస్కెట్స్ బ్రెడ్స్ పాకెట్స్ జాతీయ మానవ హక్కుల మండలి సీనియర్ సభ్యులు గ్రామీణ వైద్యులు వీపూరి పరాంకుశం చేతులమీదుగా పంపిణీ జరిగినది ఈ కార్యక్రమంలో వీపురి పరాంకుశం గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజులు పెండ్లి రోజులు మరియు కీర్తిశేషులు జ్ఞాపకార్థకంగా రోజులలో నిరుపేదలకు అన్నదానాలు వస్త్ర దానాలు ఆర్థిక దానాలు చేయాలని చేస్తే మనం మన కుటుంబంని ఆ దేవుడు చల్లగా చూస్తాడని ఆ దేవున్ని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమములో శాలిగౌరారం మండలం సీనియర్ లీడర్ అల్లే రాములు తులా వెంకటేశ్వర్లు గుండా వీరేశం బొల్లెపల్లి సైదులు గూడాపూరి దావీదు ఓగోటి యాదయ్య కూటికంటి సైదులు నార్కట్పల్లి పరమేశ సిరిపంగి రఘు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉచిత కంటి పరీక్ష శిబిరం



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 21,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్ గ్రామపంచాయతీ వద్ద శుకరవారం ఉదయం 8 గంటలకు నుండి గ్లోబల్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది అని కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు శిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలియజేశారు.దీనిని గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైన వారికి సబ్సిడీతో కళ్ళజోళ్లను అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను సబ్సిడీలో నిర్వహిస్తారని ఈ అవకాశంను నారాయణపురం గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని ప్లే చేశారు.

## ఆయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం అందించిన కుసుమాంజలి పుట్టిన రోజు వేడుక

మిర్యాలగూడ నవంబర్ 21 (నిజం న్యూస్)



స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నందు ఈరోజు, 21.11.2024, కుసుమాంజలి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ బొడ్డు హనుమంత రావు-క్రాంతి దంపతులు మరియు శ్రీ సూరేపల్లి విజయ్ కుమార్-ధనలక్ష్మి దంపతుల కుమార్తె కుసుమాంజలి జన్మదిన వేడుకలో భాగంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం (భిక్ష) ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామాలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కుసుమాంజలికి ఆయురారోగ్యాలతో కూడిన దీర్ఘాయుష్షను కోరుతూ ఆశీర్వాదములు అందించారు.కుసుమాంజలి తల్లిదండ్రులు మాట్లాడుతూ, "ఈ పవిత్రమైన రోజున భగవంతుడి కృపతో భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో సంతసంగా ఉంది" అని తెలిపారు. ప్రముఖులతో పాటు స్థానిక భక్తులంతా ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.

## రామ్ సరసన మిస్టర్ బచ్చన్ హీరోయిన్

నటుడు రామ్ పోతినేని హీరోగా కొత్త సినిమా పట్టాలెక్కింది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' విజయాన్ని అందుకున్న మహేశ్ ఈ చిత్రానికి దర్శకత్వం చేయనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. ఇందులో చిత్రబృందం పాల్గొన్నారు. దర్శకులు హను రాఘవపూడి, గోపీచంద్ మలినేని, శివ నిర్వాణతోపాటు సినీ ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని టీమ్‌కు అభినందనలు తెలిపారు. ముహూర్తపు షాట్‌కు హను రాఘవపూడి క్లాప్ కొట్టారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'డబుల్ ఇస్మార్ట్' తర్వాత రామ్ నటిస్తోన్న చిత్రమిదే. రామ్ 22వ సినిమాగా ఇది సిద్ధమవుతోంది. ఖీజూనీ 22గా ప్రచారంలో ఉంది. హై ఎనర్జీతో న్యూ ఏజ్ స్టోరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు సమాచారం. రామ్ విభిన్నమైన లుక్‌లో కనిపిస్తారని వార్తలు వస్తున్నాయి. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్‌లు దీన్ని నిర్మిస్తున్నారు. 'మిస్టర్ బచ్చన్'తో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే.

## భావోద్వేగ సన్నివేశాలపై రాజమౌళి








భావోద్వేగ సన్నివేశాలు మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సిద్ధహస్తుడు. అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్ఓరత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగ భ్రితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం' చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. చిరంజీవి 'కొదమసింహం' మూవీలో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోగా...అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదని రాజమౌళి భావించారు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయి' అని రాజమౌళి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాజమౌళి ఎంబి 29 పనుల్లో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటివరకూ మహేశ్‌బాబు కనిపించని సరికొత్త అవతారంపై దర్శనమివ్వనున్నారు.

# తెలుగు టైటాన్ ప్లే ఆఫ్ ఆశలు సజీవం!




ప్రో కబడ్డీ 11వ సీజన్ పోటీలు హెూరాహెూరీగా సాగుతున్నాయి. అన్ని మ్యాచ్‌లు కబడ్డీ అభిమానులను అలరిస్తున్నాయి. ప్రో కబడ్డీ 11వ సీజన్‌లో భాగంగా బుధవారం గుజరాత్ జెయింట్స్, దబాంగ్ ఢిల్లీ మధ్య మ్యాచ్ నోయిడా ఇండోర్ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో 39%-%39తో డ్రాగా ముగిసింది. ఢిల్లీ తరపున మరో సూపర్ 10ని కైవసం చేసుకున్న అషు మాలిక్ నుంచి బలమైన ప్రదర్శన ఉన్నప్పటికీ, బెంచ్ వెలుపల పార్తీక్ దహియా యొక్క ప్రభావవంతమైన ప్రదర్శన, 20 పాయింట్లతో, గుజరాత్ జెయింట్స్‌ను చివరి వరకు వేటలో ఉంచింది. సాయంత్రం తర్వాత మరో ఉత్కంఠభరితమైన పోటీని అందించింది. తెలుగు టైటాన్స్ యూ ముంబాపై 31%-%29తో విజయం సాధించింది. నోయిడా ఇండోర్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠ పోరులో యు ముంబాను అధిగమించిన టైటాన్స్ నిశ్చయమైన రక్షణాత్మక ప్రయత్నం, ఆశిష్ నర్వాల్ నుండి 8 పాయింట్ల కీలక సహకారంతో టైటాన్స్ కష్టపడి విజయం సాధించింది.ప్రో కబడ్డీ లీగ్ 11 వ సీజన్ పాయింట్ల పట్టిక ఈరోజు దగ్గరి పోటీ జరిగిన మ్యాచ్‌ల తర్వాత కొన్ని ఆసక్తికరమైన మార్పులను చూసింది. దబాంగ్ ఢిల్లీ కేసీ, గుజరాత్ జెయింట్స్ 29%-%29తో డ్రాగా ఆడాయి, ప్రతీ జట్టుకు కీలక పాయింట్ లభించింది. అదే సమయంలో, తెలుగు టైటాన్స్ యూ ముంబాపై 31%-%29 తేడాతో స్వల్ప విజయం సాధించి, తమ ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఈ ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ, హర్యానా స్టీలర్స్ 11 మ్యాచ్‌లలో 41 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. యూ ముంబా, వారి ఓడిపోయినప్పటికీ, రెండవ స్థానంలో కొనసాగుతోంది, కానీ ఇప్పుడు 12 మ్యాచ్‌ల నుండి 40 పాయింట్లతో స్టీలర్స్‌కు అద్భుతమైన దూరంలో ఉంది. బెంగళూరు బుల్స్‌పై పాట్నా పైరేట్స్ అద్భుత విజయం (54%-%31)తో 37 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయిన పుణెరి పల్టన్‌ను అధిగమించి 38 పాయింట్లతో మూడో స్థానానికి ఎగబాకింది.

తెలుగు టైటాన్స్ కష్టపడి విజయం సాధించి 37 పాయింట్లతో ఐదో స్థానానికి ఎగబాకింది, జైపూర్ పింక్ పాంథర్స్, ఒక మ్యాచ్ తక్కువ ఆడి, ఇప్పుడు 35 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది, దబాంగ్ ఢిల్లీ కేసీతో సమంగా ఉంది. ఇక తమిళ్ తలైవాస్, యూపీ యోధాస్ ఎనిమిదో స్థానం కోసం టైలో కొనసాగుతున్నాయి, రెండూ 28 పాయింట్లతో ఉన్నాయి. ఇక బెంగాల్ వారియర్జ్ గట్టి పోటీ ఇస్తున్నా.. విజయాలు సాధించడం లేదు. దీంతో 23 పాయింట్లతో 10వ స్థానంలో కొనసాగుతోంది. గుజరాత్ జెయింట్స్ డ్రా 15 పాయింట్ల వరకు చేరుకోవడానికి సహాయపడుతుంది, కానీ వారు స్టాండింగ్‌లో 11వ స్థానంలో ఉన్నారు. బెంగళూరు బుల్స్ 12 మ్యాచ్‌లలో 14 పాయింట్లతో చివరి స్థానంలో కొనసాగుతూ, తమ ప్రచారాన్ని మలుపు తిప్పలేకపోయింది.

# ఆకాశమే హద్దుగా ఆలీ హసన్ చెలరేగాడు

కసి కొద్ది కొట్టాడు. బలంగా కొట్టాడు. దృఢంగా కొట్టాడు. గట్టిగా కొట్టాడు. ఇష్టానుసారంగా కొట్టాడు. వీర విహారంగా కొట్టాడు. ఆకాశమే హద్దుగా చెలరేగాడు. బంతి మీద కోపం ఉన్నట్టు.. దీర్ఘకాల శత్రుత్వం ఉన్నట్టు కొట్టాడు. పై ఉపమానాలు కూడా సరిపోవు.. ఎందుకంటే అతని బ్యాటింగ్ అలా ఉంది కాబట్టి.. వీరోచితమైన ఇన్నింగ్స్ అంటాం కదా.. అతడు ఆడిన ఇన్నింగ్స్ అంతకంటే గొప్పది. బంతి పడటమే ఆలస్యం బౌండరీ లక్ష్యంగా ఆడాడు. బౌండరీ లైన్ చిన్నబోయేలాగా ఆడాడు. బౌలర్ చిన్నబుచ్చుకునేలా ఆడాడు. బంతిని కొట్టుడు కొడితే ఎక్కడో గాల్లో లేచింది. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా 8సార్లు గాలిలో గింగిరాలు కొట్టింది. స్పెయిన్ వేదికగా టీ 10 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో యునైటెడ్ సీసీ గిరోనా, పాక్ బార్సిలోనా జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్లో ముందుగా పాక్ బార్సిలోనా బ్యాటింగ్ చేసింది. ఆ జట్టు ఆటగాడు ఆలీ హసన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 8 బంతుల్లో 8 సిక్సర్లు కొట్టాడు. ముఖ్యంగా ఏడవ ఓవర్లో చివరి ఐదు బంతుల్లో ఐదు సిక్స్ లు కొట్టాడు. ఇక ఎనిమిదో ఓవర్లో వరుసగా మూడు బంతుల్లో మూడు సిక్సర్లు బాదాడు. అతడు బ్యాటింగ్ జోరుకు బార్సిలోనా స్కోర్ బోర్డు రాకెట్ వేగంతో పరుగులు పెట్టింది. మైదానంలో ప్రేక్షకులు ఈ అద్భుతమైన బ్యాటింగ్ చూస్తూ కేరింతలు కొట్టారు. ప్రత్యర్థి సి సి టీం బౌలర్లు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. హసన్ మొత్తంగా 16 బంతులు ఎదుర్కొని 55 పరుగులు చేశాడు. ఇందులో 8 సిక్స్ లు ఉండగా, ఒకే ఒక్క బౌండరీ ఉంది. దీంతో ఆ జట్టు 10 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టానికి 194 పరుగులు చేసింది. ఓవర్ కు 19.4 పరుగుల చొప్పున ఆ జట్టు స్కోర్ చేసింది. టీ -10 చరిత్రలో ఏజట్టుకైనా ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. బార్సిలోనా విధించిన 195 పరుగుల విజయ లక్ష్యాన్ని చేదించడానికి సీసీ జట్టు రంగంలోకి దిగింది. అయితే ఏ దశలోనూ ఆ టార్గెట్ చేజ్ చేసేటట్టు కనిపించలేదు. ఆటగాళ్లు ధాటిగా ఆడే క్రమంలో వెంటవెంటనే అవుట్ అయ్యారు. ఫలితంగా 9.4 ఓవరలో 95 పరుగులకే ఆల్ అవుట్ అయ్యారు. దీంతో పాక్ బార్సిలోనా జట్టు ఏకంగా 99 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఇది కౌంటి మ్యాచ్ కావడంతో రికార్డుల్లోకి ఎక్కలేదు.. అయితే 8 బంతుల్లో 8 సిక్స్ లు కొట్టిన హసన్ ఓవర్ నైట్ స్టార్ అయిపోయాడు. ఇతడికి కనక పాకిస్తాన్ జాతీయ జట్టులో అవకాశం కల్పిస్తే సంచలనాలు సృష్టిస్తాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.." పాకిస్తాన్ జట్టు క్రికెట్ ఇబ్బందికర పరిస్థితిలో ఉంది. ఇలాంటప్పుడు ఈ తరహా ఆటగాళ్లకు అవకాశాలు కల్పిస్తే బాగుంటుంది. జట్టు ఒక్కసారిగా గాడిలో పడుతుంది. ఇలాంటి ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పాకిస్తాన్ క్రికెట్ బోర్డుపై ఉందని" పాక్ క్రికెట్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా వ్యాఖ్యానిస్తున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఏటూరునాగారం నవంబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఎల్లవేళలా ఆదుకుంటా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూరు నాగారానికి చెందిన గణపారపు శైలజ కొన్ని రోజుల కిందట చనిపోవడం జరిగింది అది తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారికి 5.000.వేల రూపాయలు మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో వారి తల్లి శారద కి అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో తాడూరి రఘు. గండేపేల్లి నర్సయ్య. కుమ్మరి చంద్రబాబు. జాడి బోజారావు. దేపాక శ్రీరాములు. వావిలాల కిషోర్. కుదురుపాక రాకేష్. రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థి దశ నుండే శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



తొర్రూరు నవంబర్ 21 (నిజం చెప్పుతాం) విద్యార్థి దశ నుండే పిల్లలు శాస్త్రీయంగా ఆలోచిస్తూ తార్కిక మరియు వివేచన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ వైద్యులు, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తొర్రూరు ఎస్ఐ ఉపేందర్ లు అన్నారు.జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను గురువారం పట్టణ కేంద్రంలోని హైస్కూల్ లో నిర్వహించారు.ఈ పోటీలలో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల నుండి 19 టీంలు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా జెవివి మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య సమన్వయంతో నిర్వహించారు. అనంతరం విజేతులకు బహుమతులు మెమొంటో మరియు ప్రశంస పత్రాలు విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని, ప్రతి ఒక్కరు కూడా చెకుముకి రాయి లాగా తారాజువ్వలను వెదజల్లుతూ చీకటిని తొలగించుకుని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం వైపు అడుగులు వేయాలని అందుకు అక్షరమే సరైన ఆయుధమని అన్నారు.ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ సైన్స్ లేనిది ఈ సమాజం లేదని విద్యార్థి మీ దశ నుండే వివేచన వివక్షనన్ను పెంపొందించుకోవాలని కోరారు. ప్రభుత్వ విభాగంలో తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో కేజీబీవీ, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో జడ్పిహెచ్ఎస్ కంఠాయపాలెం, ద్వితీయ స్థానంలో జడ్పిహెచ్ఎస్ తొర్రూరు, రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానంలో టీఎస్ ఎంఎస్ మోడల్ స్కూల్ గుర్తురు, ద్వితీయ స్థానంలో సోషల్ వెల్ఫేర్,ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో వికాస్ హై స్కూల్, ద్వితీయ స్థానంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.ఇందులో ప్రథమ స్థానంలో గెలుపొందిన టీమ్ లు ఈనెల 28న జిల్లా స్థాయి మహబూబాబాద్ లో జరిగే చెకుముకి పోటీలలో పాల్గొననున్నట్లు పాల్గొంటారని తెలిపారు. మెమొంటోలను జెవివి మాజీ మండల అధ్యక్షులు కీ.శే కొల్లవజుల చంద్ర శేఖర్ జ్ఞాపకార్థం వారి తండ్రి రాధాకృష్ణమూర్తి అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు లక్ష్మీనారాయణ, శనిగరం వీరస్వామి,జెవివి జిల్లా ఉపాధ్యక్షులు కొండం వసుందర్ , చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం, కోశాధికారి ఎద్దు వెంకన్న, బాధ్యులు జ్యోతి, రేణుకా దేవి, లింగమూర్తి, బ్రహ్మానందరెడ్డి, కొండం జనార్ధన్,ప్రేమలత, చంద్రమౌళి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా చేపట్టాలి

**- జిల్లా వ్యాప్తంగా దాదాపు 100 శాతం ఇంటింటా సర్వే జరిగింది.**

**- సర్వే డేటా ఎంట్రీ తీరును పరిశీలించి, ఆపరేటర్లకు దిశానిర్దేశం చేస్తున్న... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా నమోదును ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా పక్కగా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గల భవనంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఎంట్రీ నమోదుకు లాగిన్ ఇవ్వడం



జరిగినదని, డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు గా 100 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరించారని సర్వే వేగవంతంగా పూర్తి జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎం.పి. ఓ. రహీం, ఈ డి ఎం దేవేందర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులుపాల్గొన్నారు.

## తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

ఏటూరునాగారం నవంబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు డిసెంబర్ మాసంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.శిక్షణా తరగతులకు హాజరుకావడానికి ఆసక్తి గల ములుగు జిల్లా గిరిజన వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ములుగు లో తేది.22.11.2024 సాయంత్రం 5 గంటల లోపు నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు. కార్యదర్శి, తెలంగాణ మీడియా అకాడమీ, హైదరాబాద్.

## ఏటూరునాగారం సబ్ డివిజన్ టిడబ్ల్యూజెప వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షులుగా రవీంద్రనాథ్ ఠాగూర్ ఏకగ్రీవంగా

ఏటూరునాగారం నవంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూర్నాగారం సబ్ డివిజన్ టిడబ్ల్యూజెప వర్కింగ్ జర్నలిస్టు కమిటీ అధ్వర్యంలో ఏటూరునాగారం సబ్ డివిజన్ నూతన కమిటీ వర్కింగ్ జర్నలిస్టు కమిటీ ఎన్నికల ప్రక్రియ ద్వారా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాగా వర్కింగ్ జర్నలిస్టుల అధ్వర్యంలో టి డబ్ల్యూ జేఏ ములుగు జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో ఎన్నిక ద్వారా ఈ కమిటీని ప్రకటించడం జరిగింది,సబ్ డివిజన్ ఏటూరునాగారం వర్కింగ్ జర్నలిస్టు కమిటీ అధ్యక్షుడుగా భూక్యా రవీంద్రనాథ్ ఠాగూర్ ను ఏకగ్రీవంగా ఏన్నుకొవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి, వెంకటాపూర్ , ను ఏన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న ప్రకటించారు. ఎన్నిక తర్వాత రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ కమిటీ నిర్ణయాల మేరకు యూనియన్ అభివృద్ధి కోసం మరియు జర్నలిస్టు సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇస్తూ నాకు





ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకుధన్యవాదములు తెలుపుతున్నానన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- మార్చల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చనిపోయిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం.**

కల్వకుర్తి మండలం ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 21 (నిజం చెపుతాం ):-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్య%శీ%లో కల్వకుర్తి మండలం పరిధిలోని లోని మార్చాల గ్రామంనికి చెందిన గోరటి సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న టువంటి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.3000/- గ్రామ పార్టీ నాయకులు అందరూ కలిసి 6000/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం సునీత వెంకట్ రెడ్డి, రైతూ సమన్వయ సమీతి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్



మదమ్మోహ రావు, రంగయ్య. విజయ డెయిరీ అధ్యక్షులు కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఉప్పల వెంకటేశ్ మిత్ర బృందం సభ్యులు వట్టెపు కిషోర్, యువ నాయకులు తలారి పురుషోత్తం,బీజినేపల్లి బాలరాజు, వట్టేపు గణేష్, ఆంజనేయులు, పెరుమ్మల్ల రమేష్ ,కృష్ణ,గ్రామ నాయకులు పాండు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ములుగు జిల్లాలోని రాయినిగూడెం ప్రాథమిక సందర్శించిన నిమ్స్ బృందం

ఏటూరునాగారం (ములుగు) నవంబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఆరోగ్య కేంద్రం, పరిధిలోని జంగాలపల్లి గ్రామాన్ని, నిమ్స్ వైద్య బృందము సందర్శించింది. మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని మరియు అవగాహన సదస్సును పరిశీలించి, వైద్య సిబ్బంది అందించిన, సేవలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక అక్కడికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, నాటు వైద్యులను సంప్రదించి వైద్యము తీసుకొని ప్రాణాల మీదికి కొని తెచ్చుకోకూడదని, అవసరానికి మించి రెగ్యులర్గా పెయిన్ కిల్లర్ వాడకూడదని, అనారోగ్యము ఉన్నట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లచే చికిత్స చేయించుకోవాలని సూచించారు. మూడు రోజు లు అందించిన సేవలు మరియు రక్త పరీక్షల రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు . అటు తరువాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులను టీ హబ్ కేంద్రాన్ని మరియు రేడియోలోజి హబ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్. ప్రసాద్ ఇంచార్జ్ మాస్ మీడియా అధికారి సంపత్ జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు , ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు డాక్టర్ ప్రేమ్ సింగ్ డాక్టర్ నవ్యరాణి ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు సూపర్వైజర్ దేవేందర్ ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోడపత్రిక విడుదల చేస్తున్న ముదిరాజులు

**- ముదిరాజ్ మహాసభ దశాబ్ద ఉత్సవాలు:**

రేవల్లి నవంబర్ 21 (నిజం చెపుతాం )ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచ ముత్యకారుల దినోత్సవం నవంబర్ 21 2014 న ఆవిర్భవించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నేటితో దశాబ్ద కాలం గడుస్తుంది ఈ సందర్భంగా గ్రామాలలోని ముదిరాజులు గురువారం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా తల్పునూరు గ్రామంలో ముదిరాజులు గోడపత్రిక విడుదల చేశారు విడుదల చేశారు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కాశన్న మాట్లాడుతూ ముదిరాజులను బీసీ ఏ లో చేర్చాలని చెరువులు కుంటలపై ముదిరాజులకే పూర్తి అధికారం ఇవ్వాలని మత్స్య శాఖకు 3000 కోట్లు మత్స్యశాఖ కో-ఆపరేటివ్ సొసైటీకి కార్పొరేషన్ ఫండ్ 1000 కోట్లు మంజూరు చేయాలని సొసైటీ ఎన్నికలు జరిపి, చైర్మన్ పాలకమండలి ఏర్పాటు చేయాలని అన్నారు కులగణన పూర్తి చేసి జనాభాకు తగిన విధంగా రిజర్వేషన్లలో ముదిరాజుల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పి.కృష్ణయ్య కార్యదర్శి ఎ.నవీన్ కుమార్, నాయకులు కె.గోవర్ధన్, పి. ఆంజనేయులు లక్ష్మయ్య ఎ.సురేష్ ఎస్.ఆంజనేయులు, బి. లక్ష్మయ్య, కె.నారాయణ బి.కుర్మయ్య, కె.నర్సింహ పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైన్స్ పై పట్టు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)గ్రామీణ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు సరైన సైన్స్ కిట్ లేకపోవడం వల్ల సైన్స్ సబ్జెక్ట్ లో వెనుకబడి పోతుంటారని అందువల్ల వారిలోని సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సైన్స్ కిట్లు మంజూరు చేయడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సూర్య చంద్ర ప్యాలెస్ హైస్కూల్ లో గురువారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న 52వ రాష్ట్ర బాల వైజ్ఞానిక దర్శిని మరియు 12వ ఇన్స్పిరేషన్ అవార్డుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ సైన్స్ అంటే నిజం అని ఇది జీవితంలో చాలా ముఖ్యమైనదని అన్నారు. చాల సంవత్సరాల ముందు నుంచే విద్యా పరంగా వనపర్తి ముందు ఉంటుందని, పాలిటెక్నిక్ కళాశాల, పి.జి కళాశాల తదితర కళాశాలలు ఇక్కడ ఉన్నాయని ఇలాంటి ప్రాంతంలో వైజ్ఞానిక పరంగా కూడా ముందు ఉంచాడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆకర్షితులను చేయడానికి జిల్లా యంత్రాంగం నుండి అన్ని పాఠశాలలకు సైన్స్ కిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలో సైతం వైజ్ఞానిక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించబడిందని గుర్తు చేశారు. విద్యార్థులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని, స్ఫూర్తి పొంది భవిష్యత్తులో ఐ.ఐ.టి, ఎయిమ్స్ వంటి గొప్ప కళాశాలల్లో సీట్లు సంపాదించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ నేటి నుంచి 3 రోజుల పాటు సైన్స్ ఫెయిర్ తో పాటు కేంద్ర ప్రభుత్వ 12 వ ఇన్స్పిరేషన్ అవార్డు కార్యక్రమం నిర్వహించడం.జరుగుతుందన్నారుజూనియర్ స్థాయిలో 6 నుండి 10 వ తరగతి విద్యార్థులు, సీనియర్ స్థాయిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైన్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనే ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వారిని డిసెంబర్ మొదటి వారంలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలకు పంపడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే ఇన్స్పిరేషన్ అవార్డుల్లో మొదటిస్థానం పొందిన వారికి స్కాలర్ షిప్ సైతం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రపంచం ఇంత వేగంగా అభివృద్ధి సాధించడానికి కారణం విజ్ఞాన శాస్త్రం అభివృద్దే అని , వనపర్తి జిల్లాలోని విద్యార్థులను విజ్ఞాన శాస్త్ర పరంగా అభివృద్ధి సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యాబుద్దులు బాగా నేర్పించి ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని విద్యార్థిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. వనపర్తి జిల్లాకు ఉన్న



విద్యాపర్తి జిల్లా పేరును మరింత బలోపేతం చేయాలని కోరారు.కార్యక్రమం అనంతరం కలెక్టర్ విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన ప్రదర్శనలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల విద్యా అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పట్టుదల కృషిని చూసి సవ్యాంగులు స్ఫూర్తి పొందాలి

**- జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానాములో దివ్యాంగుల క్రీడా పోటీలను నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ట్రై సైకిల్ పరుగు, చేస్, క్యారమ్, షార్ట్ ఫూట్ ఆటల పోటీలు నిర్వహించగా కలక్టర్ ట్రై సైకిల్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధ పడతారని, లక్ష్య సాధనలో అది వైకల్యం మాత్రమే తప్ప అసాధ్యమైనది కాదని కలక్టర్ పేర్కొన్నారు.దివ్యాంగుల పట్టుదల, ఆత్మస్థైర్యాన్ని సవ్యాన్గులు సైతం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.సంక్షేమ శాఖ ద్వారా పార ఒలింపిక్ మాదిరి జిల్లాలో దివ్యాన్గులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన క్రీడాకారులకు, క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు, దివ్యాంగులైన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .



# ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల రుణాలను గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయిన 39 రుణాలను వేగంగా గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించి ట్రైకార్ రుణాలను, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను కూడా వేగంగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు.ఆయా శాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయము చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. కేంద్ర బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలందరికీ చేరువ చేయాలన్నారు. ఇవి చాలా ముఖ్యమైన పథకాలని, బ్యాంకర్లు అందరూ సీరియస్ గా దృష్టి సారించాలని సూచించారు. ఆయా బ్యాంకుల్లో ఖాతాలు కలిగిన ప్రతిఒక్కరికి బీమా పథకాలని అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకులలో ఈ బీమా అమలు చాలా తక్కువగా ఉందని, సంఖ్య పెంచాలన్నారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2



లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అన్ని వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించాలి.సమాజంలోని అన్ని వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. కాబట్టి అందరూ బ్యాంకర్లు సమాజంలో విభిన్న వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించే దిశగా క్యాంపులను ఏర్పాటు చేయాలి అని సూచించారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, కాలేజీలలో ఆర్థిక అక్షరాస్యత క్యాంపులను నిర్వహించాలని సూచించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ నగేష్, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులందరికీ మంచి రోజులే



**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా మత్స్యకార సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మత్స్యకారులందరికీ మంచి రోజులు వచ్చాయని మత్స్యకారుల అభివృద్ధి కోసం,ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మత్స్యకార కుటుంబాలను బిసి డి గ్రూప్ నుంచి ఎ గ్రూప్ లోనికి మార్చడం.చేపల వేట చేసుకునే మత్స్యకారులందరికీ చెరువులపై పూర్తి హక్కులు కల్పించడం, ఉచిత చేపపిల్లలను పంపిణీ చేయడం లాంటి అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని మత్స్యకారులు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంచి రోజులు రానున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘాల సభ్యులకు మత్స్యకారులకు మహిళలకు మత్స్యకార యువకులకు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు




గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ నవంబర్ 21(నిజం చెబుతాం) ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా గోపాల్పేట మండల మత్స్యకార సంఘం అధ్యక్షులు మత్స్యకార భవనంలో జండా ఎగరవేసిన బొల్లెద్దుల బాలరాజు వారు మాట్లాడుతూ కులగనన సంపూర్ణంగా పూర్తి చేసి బీసీల జనాభా ప్రాతిపదికన పెరిగే రిజర్వేషన్లు ముదిరాజులకు మా జనాభా కు తగ్గట్టు మా వాట మాకు ఇవ్వాలి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు కల్పించాలి ముదిరాజుల అభివృద్ధి కోసం వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలి తెలంగాణ మత్స్యకారులకు 3000 కోట్లు నిధులు కేటాయించాలి వివిధ పథకాల ద్వారా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలి కార్యక్రమంలో మత్స్యకారుల మండల గ్రామ అధ్యక్షుడు బి .బాలరాజు మాజీ అధ్యక్షుడు మేస్త్రి బాలయ్య ఉపాధ్యక్షులు ఎస్ రాములు సెక్రటరీ కోరమని చంద్రయ్య డైరెక్టర్లు గంగారాం వెంకటయ్య పోతురాజు రాములు మైబుసు కే వెంకటయ్య డీలర్ బి సాయిబాబు బి నరసింహ బి నాగరాజు వాసు ఆంజనేయులు జి రాములు కే వెంకటయ్య బాలస్వామి బాలరాజు జె శేఖర్ తదితరులు మత్స్యకారులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**- డాక్టర్ ఎంపీ మల్లు రవి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి.ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు బంద్ అవుతాయి అని హేళన చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం. టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత కేసీఆర్ ప్రభుత్వం.కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాలకు నిధులు ఎక్కడ కొదవ లేకుండ అన్నీ సంక్షేమ పథకాలకు నిధులు సమకూరుస్తున్నాడని ఎంపీ మల్లు రవి తెలియజేశారు.

# నిరుపేద వికలాంగురాలికి రావుల చేయూత




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 21 (నిజం చెబుతాం) పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి మాజీ పార్లమెంట్ సభ్యులు వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయంతో గురువారం కుట్టు మిషన్ ను అందజేశారు. వివరాల్లోకి వెళితే యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి గ్రహణమొర్రి చెవులు సరిగ్గా వినపడవు,అదేక్రమంలో మాటలు సరిగ్గా రావు.తన పెన్షన్ డబ్బులలో నెలకు వేయి రూపాయలు ఇస్తామని కుట్టుమిషను ఇప్పించమని స్థానికంగా ఉన్న ఓ పాత్రికేయుడిని అడిగింది.ఆ పాత్రికేయుడు నీ డబ్బులు ఏమొద్దులే అమ్మ అని,ఇట్టి విషయం తెరాస యువనాయకుడు వడ్డె రమేష్ దృష్టికి తీసుకొచ్చారు.తను మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఆర్థిక సాయం అందించారు. కష్టకాలం లో ఆదుకునేవారే నిజమైన నాయకులు అంటూ రావుల చంద్రశేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యాపర్ల మాజీ సర్పంచ్ ఆనంద్, అడ్వకేట్ కిషోర్ కుమార్ రెడ్డి లు కుట్టుమిషన్ ను మహేశ్వరికి అందించారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, మునిస్వామి, రామకృష్ణ, గోఖారి, రవిగౌడ్, అంజి, బాలకృష్ణ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప -2-తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యావత్ దేశాన్నె సంచనాలు సృష్టిస్తుంది

**- అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్నవంబర్ 21 (నిజం చెబుతాం )ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న పుష్ప -2 సినిమా పాట్నాలో విడుదల చేసిన ట్రైలర్ కేవలం 3 రోజుల్లోనే ఒక్క తెలుగు భాషలోనే 60 మిలియన్ల వ్యూస్ సాధించి రికార్డు క్రియేట్ చేసింది. ఈ సందర్భంగా గురువారం అల్లు అర్జున్ ని కలిసి ఘనంగా సత్కరించి పుష్ప -2 ట్రైలర్ విజయవంతమైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లుఅర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రవి కుమార్ గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ అభిమాన నటుడు నటించిన పుష్ప -2 సినిమా ట్రైలర్ దేశ వ్యాప్తంగా సంచలనాలు నమోదు చేసిందని పుష్ప రాజ్ దెబ్బకు యూట్యూబ్ షేక్ అవుతోందని గతంలో ఏ భారతీయ సినిమాకు రాలేనన్నీ వ్యూస్ వస్తున్నాయని వెల్లడించారు. ట్రైలర్ కే రికార్డ్ క్రియేట్ చేస్తున్న పుష్పరాజ్ దేశ వ్యాప్తంగా త్వరలో రిలీజ్ అవ్వబోతున్న ఈ సినిమా మరిన్ని సంచనాలు సృష్టిస్తుందని తమ అభిమాన నటుడు సినిమా కోసం దేశ వ్యాప్తంగా బన్నీ అభిమానులు ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు.సినిమా విడుదల సందర్భంగా భారీ విజయం సాధించబోతున్న పుష్ప -2 సినిమా కోసం ఘనంగా సంబురాలు చేసుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నామని తెలియజేశారు .ఈ కార్యక్రమం లో అల్లుఅర్జున్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 21( నిజం చెబుతాం)జార?ండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పిడి తథ్యమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ జోస్యం చెప్పారు. అందుకోసమే తన పదవి కాపాడుకునేందుకు, సోనియా గాంధీకి తనపట్ల నమ్మకం కలిగించుకునేలా ప్రసన్నం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి నానా రకాలుగా ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. సోనియా దేవత అంటూ ఆమె కాళ్లు కడిగి నీళ్లు నెత్తిమీద జల్లు కోవాలంటూ.. రాహులే దేశానికి సర్వస్వమంటూ భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నిత్యం కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడం, కప్పం కట్టడంపైనే రేవంత్ కాలం గడుపుతున్నారంటూ విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన తీరుపై ఎన్.వి.ఎస్.ఎస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒకరోజు గడిస్తే చాలనే ఆలోచనలో రేవంత్ రెడ్డి..... హమ్మయ్య..! ఈరోజు గడిచిందనే భావనలో ప్రజలు ఉన్నట్లుగా అభివర్ణించారు. రేవంత్ రెడ్డి.. తన పదవిని కాపాడుకోవడానికే ప్రాధాన్యతనిస్తూ పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం ఎక్కడ తమ భూములను గుంజుకుంటుందోనని, ఇల్లు కూలగొడుతుందేమోననే భయంలో ప్రజలు ఉన్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే.. కూలగొట్టడం, కొల్లగొట్టడం.. దోచుకోవడం, దాచుకోవడం.. భూములు అమ్మడం, బీర్లు అమ్మడమేనా అంటూ ఎన్.వి.ఎస్.ఎస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల కోసం పాలన చేయకుండా ఇతర రాష్ట్రాల్లో రాజకీయాల కోసం, ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశాలను మెరుగుపర్చుకోవడం కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రయోగశాలగా మార్చుకున్నారంటూ ఆరోపించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన తీరు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు. అసలు తెలంగాణ రాష్ట్రానికి రాహుల్ ముఖ్యమంత్రా.. లేక రేవంత్ రెడ్డా...? అన్న అనుమానం ప్రజల్లో నెలకొందని ఎన్.వి.ఎస్.ఎస్ విమర్శించారు.ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, సోనియా గాంధీ పట్ల విధేయత చాటుకుని, నమ్మకం కలిగించుకునేలా ప్రసన్నం చేసుకోవాలని రేవంత్ రెడ్డి నానా రకాలుగా మాట్లాడుతున్నాడు. అయినా, కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ ను నమ్మడం లేదనే విషయంలో అనేక అంశాల ద్వారా స్పష్టమవుతున్నది.ఏడాది కాలం నుంచి మంత్రివర్గ విస్తరణ చేసి, కీలక శాఖలను తనవారికి అప్పజెప్పాలని పదేపదే కేంద్రాన్ని ప్రాధేయపడుతున్నా రేవంత్ కు అనుమతి ఇవ్వడం లేదు.రాష్ట్రాన్ని పాలిస్తున్నది ఎవ్వరనేది తెలంగాణ ప్రజల్లో సంశయం నెలకొంది. వీసీల నియామకం కావాలన్నా.. కార్పొరేషన్ల నియామకం జరగాలన్నా.. పదాధికారుల నియామకం జరగాలన్నా, మంత్రివర్గ విస్తరణ చేయాలన్నా ఫైలు పట్టుకుని ఢిల్లీకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది.మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాంట్రాక్టు రాహుల్ గాంధీ చెప్పినట్లుగానే రేవంత్ ముందుకెళ్తున్నడు.కులగణన, రైతు రుణమాఫీతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాల విషయంలో అదే తంతు నడుస్తున్నది.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదు.ఒక్క విద్యార్థికి కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ చేసిన దాఖలాల్లేవు. ప్రభుత్వ బకాయిల కారణంగా ఏ ప్రైవేటు ఆసుపత్రిలో కూడా ఆరోగ్య శ్రీ ని సక్రమంగా అమలు చేయడం లేదు. దీనిపై సర్కారు కనీసం సమీక్షించలేదు.ప్రభుత్వం రైతు రుణమాఫీ చెల్లించదని చెప్పి.. రైతులకు బ్యాంకు అధికారులు పాసుపుస్తకాలు తిరిగి ఇచ్చిన దాఖలాలు ఎక్కడైనా కనపడుతోందా..? కాంగ్రెస్ సర్కారు భయానక పాలనలో రాష్ట్రంలో ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బతుకు వెల్లదీస్తున్నరు. కాంగ్రెస్ సర్కారు ఏ రోజు తమ భూములు గుంజుకుంటుందో.. ఇల్లు కూలగొడుతుందేమోననే భయంతో రోజులు గడుపుతున్న పరిస్థితి ఏర్పడింది.రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో దేవుళ్లపై ఒట్టు పెట్టి గట్టెక్కే విధంగా ఓట్లు దండుకుని పబ్బం గడుపుకున్నాడు.ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పథకాలు అమలు కాలే.. రుణమాఫీ అమలు కాలే.. ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు కాలేదు.దేవుడికి ఆగ్రహం వస్తుందేమోనని, తన పీఠం కదులుతుందేమోననే భయంతో రేవంత్ ఒక్కో దేవాలయాన్ని సందర్శిస్తున్నడు. మొన్న వేములవాడ, యాదాద్రి ఆలయాలను సందర్శించి చేసిన తప్పులకు చెంపలు వేసుకుని, గుంజీలు తీశాడు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లో మన తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు తెలంగాణను ఉద్ధరించామని చెప్తూ ప్రచారానికి వెళ్లారు. జార?ండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పిడి తప్పదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి కావొస్తున్న తరుణంలో కనీసం మంత్రివర్గ విస్తరణ జరుపుకోలేని ముఖ్యమంత్రి పాలన సాగించడం ఎందుకన్నట్లు ప్రజలు అభిప్రాయపడుతున్నరు. ఇచ్చిన హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి ఎవరి కోసం పాలన కొనసాగిస్తున్నట్లు అని ప్రజలు ఆగ్రహిస్తున్నారు.

# పూటకో గొడుగు పట్టే నివా కిషన్ రెడ్డిని విమర్శించడం...

**- తెలంగాణ ఉద్యమంలో ఎక్కడున్నావు.**
**- నాడు సోనియా రాక్షసి అన్న నీకు నేడు దేవత ఎలా అయ్యింది.**
**- బిజెపి నేతల గోటికి సరిపోవు.**
**- సి ఎం హెూదాను బజారుకు ఈడ్చిన రేవంత్.**
**- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాకు రావునామాజీ మండిపాటు.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 21 ( నిజం న్యూస్)పదవుల కోసం పూటకో గొడుగు పట్టే సి ఎం రేవంత్ రెడ్డి క్రమశిక్షణ తో ప్రజా నాయకుడిగా ఎదిగిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని విమర్శించే స్థాయి నికెక్కడిదని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ ప్రశ్నించారు.బుధవారం నారాయణపేటలో తన కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్,కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు,పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కిషన్ రెడ్డి నిబద్ధతతో అనేక ఉద్యమాలు చేశారని అన్నారు.కానీ నీవు మాత్రం తెలంగాణకు వ్యతిరేకంగా పని చేసి నాడు సోనియా గాంధీని రాక్షసి అని నేడు పదవి ఇవ్వగానే దేవత అయిందా అని ప్రశ్నించారు.పదవి ఇస్తే ఎవరి కాళ్ళు కడిగి అయినా నెత్తిన పోసుకుంటూ అని అన్నారు. ఆఖర్మ నిబద్ధత కలిగిన కిషన్ రెడ్డికి పట్టదని అన్నారు.కిషన్ రెడ్డిని కానీ బిజెపి కార్యకర్తను కూడా విమర్శించే స్తాయి లేదని అన్నారు బిజెపి కార్యకర్త గొటికి నీ స్థాయి సరిపోదని అన్నారు.ముఖ్యమంత్రి పదవిలో ఉండి నీ నోటి దురుసుతో పదవి నీ బజారుకీడిస్తున్నావని అన్నారు. అసలు సోనియాను నెత్తి కెట్టుతున్న నికే దేశంలో ఉండే అర్హత లేదని అన్నారు. మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడితే ప్రజలు హర్షిస్తారు అన్నారు.కేవలం పదవిని కాపాడు కోవడం కోసం సోనియాకు,రాహుల్ గాంధీకి రాష్ట్ర నుంచి డబ్బులు పంపడం ఒక్కటే నిపని అని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయకుండా ఉత్సవాలు జరుపుకోవడం దుర్మార్గమని అన్నారు.కనీసం నారాయణపేట జిల్లా మి సొంత నియోజకవర్గంలో ఏమి జరుగుతోంది మీరు ఏమేరకు స్పందించారు అని ప్రశ్నించారు. నిజాయితీ ఉంటే ఒక్క హామినైన అమలు చేశామని గుండెపై చెయ్యి వేసుకుని ఉత్సవాలు జరుపు కావాలని డిమాండ్ చేశారు.ఇకనైనా విమర్శించే ముందు ఆలోచించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

# ఎన్నికల అధికారులుగా బిజెపి సీనియర్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 21( నిజం చెబుతాం) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి డివిజన్ల ఎన్నికల అధికారులుగా కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్నికల అధికారిగా మారినేని ఫణిందర్ ను కూకట్పల్లి డివిజన్ ఎన్నికల అధికారులుగా బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి మహంకాళి లక్ష్మణు లు మల్కాజిగిరి డివిజన్ఎన్నికల అధికారిగా గొరిగ కృష్ణ ను నియమించారు

# ప్రజా పాలన విజయోత్సవాలు

**- సాంస్కృతిక కళాకారుల బృందం**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)ప్రజా పాలన విజయోత్సవాల కళాయాత్రలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మునిసిపాలిటీ పరిధిలో కమిషనర్ ఆధ్వర్యంలోమొదటగా గాంధీ చౌక్ లో,పోలీస్ స్టేషన్ ఏరియాలో,సాయిబాబా టెంపుల్ దగ్గర ప్రజా పాలనలో 6 గ్యారంటీల అమలుతీరును తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం కళాకారులు తమ యొక్క ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యం చేయడం జరిగింది ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన ఈ కళాయాత్రలో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ విజయోత్సవాల సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పకుండా భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో గ్యారెంటీగా 6 గ్యారంటీలు అమలు చేస్తామని తెలియజేయడం జరిగింది.తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం యొక్క ఆటపాటలను అభినందించి, శాలువాలతో సత్కరించడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిక సారధి బృందాన్ని అభినందించిన మక్తల్ ఎమ్మెల్యే.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు ఎన్ సువర్ణ, రాధా, శ్రీదేవి, ఎస్, శ్రీనివాసులు , డప్పు నరసింహ , డి కృష్ణయ్య బోనాసిరాజు పాల్గొనడం జరిగింది

# మేఘా రెడ్డి పై ఆటోవాలా అభిమానం




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబరు 21 (నిజం చెపుతాం) అభిమానానికి అవధుల్లేవు అనడానికి నిదర్శనం ఈ యువకుడు.తమ కుటుంబానికి ఆదెర్వైన ఆటోపై తనకు ధైర్యాన్నిచ్చే నాయకుడి ఫోటోను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగడం చూపర్లను ఆకట్టుకుంటుంది.వనపర్తి నియోజకవర్గం పెబ్బేర్ మండలానికి చెందిన మోహన్ అనే యువకుడు ఆటో నడుపుకుంటూ హైదరాబాదులో ఉంటున్నాడు.గురువారం యూసఫ్ గూడాలో వెళ్లే క్రమంలో ఆటోపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఫోటో కనిపించడంతో కొందరు యువకులు ఆ దృశ్యాన్ని ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.దాంతో ఆ యువకుడికి తన నియోజకవర్గ ఎమ్మెల్యే పై ఉన్న అభిమానానికి నెటిజన్లు ఫిదా అయ్యి ఆ యువకుడిని అభినందించారు.

# కృత్రిమ గర్భాదారణ తో మేలుజాతి పశు సంపద

**- డా ఎన్ నేతాజీ**



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి నవంబర్ 20 (నిజం చెపుతాం ) పాడి రైతులు తమ పశువులను సకాలంలో ఏదను గుర్తించి కృత్రిమ గర్భాదారణ టీకాలు వేయిస్తే మేలుజాతి దూడలు పుడతాయని మరియు లింగ నిర్ధారణ టీకాలు వేయిస్తే ఆడ దూడలు పుడతాయాని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసువాలని నారాయణ ఖేడ్ మండల పశు వైద్యాధికారి డా. నేతాజీ అన్నారు.బుధవారం నాడు జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిభిరంలో ఆయన పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరంఅయిన మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పశువులు సకాలంలో ఎదకు వచ్చేలా చుడి కట్టెల చూడాలని అప్పుడే రైతుకు లాభసాటిగా ఉంటుందని అన్నారు. మరియు గోపాల మిత్ర ధ్వారా తమఇంటి ముందు పశువులకు గర్భాదారణ టీకాలు వేసుకొని వారి సేవలు వినియోగించుకొని రైతులు మేలు జాతి పశు సంపద పెంచుకోవాలని అన్నారు. గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి మాట్లాడుతూ దూడల పెంపకం పోషణ గురుంచివివరించారు ఈ కార్యక్రమంలో డా నేతాజీ సూపర్ వైజర్ తుక్కారెడ్డి. గోపాల మిత్రలు. ఏ సాయిలు. నాగ్గొండ. మల్లేశం. పాడి రైతులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణ విరాళాల సేకరణకై త్వరలో కమిటీని వేస్తాం

**- చిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ నవంబర్ 21 ( నిజం చెబుతాం)హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం పున్నరునిర్మాణంలో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో పలు పనులు చేస్తూ ముందుకు వెళుతున్నామని ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం ఇప్పటికే కమిటీ వేసుకుని కోంతమంది సభ్యులకు భాధ్యతలు ఇచ్చామని మొన్న కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా విరాళాల సేకరణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసుకుందామని దానికి దేవసాని బాలచందర్ ని కేవలం విరాళాలు సేకరించడం కోసం ఇంచార్జ్గా నియమించడం జరిగింది. కానీ పూర్తి ఫైనాన్స్ లెక్కలు చూడడంకోసం కాదని స్పష్టం చేశారు . జమఖర్చులు చూడడం కోసం కోశాధికారి, ఉపా కోశాధికారి ఉన్నారని వారికి తోడుగా లెక్కలు రాయడం చూడడం కోసం ఒక ఇంచార్జ్ నియమించామని దాసరి కృష్ణ వెల్లడించారు. ఆలయకమిటీ బాలచందర్ ని కేవలం విరాళాలు సేకరించడం కోసం మాత్రమే నియమించామని కానీ న్యూస్ పేపర్లులో వచ్చిన వార్తలు వేరేవిధంగా ఉన్నందున అభ్యంతరాలు వస్తున్నాయని అన్నారు. కాబట్టి తదుపరి కమిటీ సభ్యులు అందరం కూర్చుని మాట్లాడకోని విరాళాల సేకరణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతం ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ భాధ్యతను పక్కన పెట్టడం జరుగుతుంది. ఎందుకంటే ఎంతోమంది ఆలయ నిర్మాణం కోసం ఎలాంటి గుర్తింపు లేకుండా పనిచేస్తున్నారు. ఈ దైవ కార్యంలో వ్యక్తిగత రాజకీయాలకు తావులేదని నిన్న వార్త పత్రికల్లో ప్రచురితమైన వార్తలు ఆలయకమిటీకి, ఆలయకమిటీ అధ్యక్షుల దృష్టిలో లేకుండా వచ్చాయని వెల్లడించారు. అధ్యక్షుడిగా వివరణ ఇవ్వాలని మీడియా ప్రతినిధుల దృష్టికి తీసుకువస్తున్నానని ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ తెలిపారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



తొర్రూరు నవంబర్ 21 (నిజం చెప్పుతా)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో మత్స్యకారులు నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గ్రామ ముదిరాజ్ స్థానిక అధ్యక్షులు కొత్తూరి ఐలయ్య బైక్ ర్యాలీ నిర్వహించి జెండా ఎగురవేసి పండుగ జరుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బోయిన సాంబయ్య సొసైటి డైరెక్టర్ పిట్టల చింటు స్థానిక ఉపాధ్యక్షుడు గుండ్ల రవికుమార్ స్థానిక బొట్టు పెద్దమనిషి సాధుల యాకంబ్రం మాజీ అధ్యక్షుడు బోయిన రాజన్న,గంట కుమార్, మాజీ ఉపాధ్యక్షులు చెట్టబొయిన సంపత్, పెరబోయిన వెంకన్న మాజీ కార్యదర్శి గంట దశరథం అలాగే స్థానిక సభ్యులు గుంటుక విరసాయిలు, గుంటుక సోములు,భూముల యాకయ్య,యాకంబ్రం,చెట్టబోయిన సంతు వెంకన్న,రమేష్,రవీందర్,హరీష్,అశోక్ అఖిల్, గంట యాకన్న, పిట్టల కుమార్, రాకేష్,రాజు, కొత్తూరి క్రిష్ణ, బోయిన రజినీ కాంత్,ప్రశాంత్,శేఖర్, గుంటుక సిద్దు, తదితరులు పాల్గొన్నారు

## రామగుండం లో... రాముని పాలన

### - కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి



రామగుండం నవంబర్ 21 (నిజం చెవ్తాం)రామగుండము నియోజకవర్గం లో.. నడుస్తున్నది అరాచక పాలనా కాదు, రాముని పాలన నడుస్తున్నది.10 యేండ్లు అధికారంలో ఉండి, రెండు సార్లు మంత్రిగా పని చేసి రామగుండము నియోజకవర్గం లో కనీసం,1000 రూ. పని కూడా చేయని కొప్పుల ఈశ్వర్ మొన్న మీడియాతో మాట్లాడి, మా నాయకుడు రామగుండము శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పైన అవాకులు, చెవాకులు పేల్చినా కొప్పుల ఈశ్వర్ కు సిగ్గు లేకుండా.. 10యేండ్లు గుర్తుకు రాని రామగుండము నియోజకవర్గ ప్రజలు,ఓడిపోయిన వెంటనే వలక ప్రేమ వెలబోస్తున్న కొప్పుల ఈశ్వర్ అని,ప్రజల కోసం మా నాయకుడు సదుపాయాల కోసం వెనకడుగు వేయడాని రామగుండము నియోజకవర్గం అభివృద్ధి కోసం,ఎంత దూరం అయినా వెళ్తాడు.అని ప్రజా ప్రభుత్వం లో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం మా నాయకుడి లక్షణం, అని ఈరోజు మీడియాతో... మాట్లాడిన రామగుండము మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి అన్నారు.

## తొర్రు మోటర్ యూనియన్ ఎన్నికలు

### - యూనియన్ అధ్యక్షులు వడ్లకొండ కుమారస్వామి




తొర్రూర్ నవంబర్ 21 (నిజం చెపుతాం)తొర్రూర్ మోటర్ యూనియన్ ఒకటో తారీకు 12వ నెల 2024 నాడు యూనియన్ ఎన్నికలు జరుగుచున్నవి. తొర్రూర్ మండలంలో ఉన్న యూనియన్ సభ్యులందరూ తప్పకుండా ఎన్నికల్లో తన ఓటు వినియోగించుకోవాలని యూనియన్ తీర్మానించడం జరిగినది. కావున యూనియన్ గౌర అధ్యక్షులు శ్రీశైలం త్వరలో యూనియన్ అధ్యక్షులు వడ్లకొండ కుమార్ స్వామి ప్రకటనలో ప్రకటించారు. యూనియన్ సభ్యత్వం ఉన్న సభ్యులందరు తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ కలెక్టరేట్ లో ఏసీబీ దాడులు

### - 20 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ డ్రాఫ్ట్ మాన్ అధికారి జ్యోతి శర్మ బాయ్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సర్వే, భూమి రికార్డుల అధికారి కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. డ్రాఫ్ట్ మాన్ అధికారి జ్యోతిశర్మబాయి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి కి పట్టుబడ్డారు. కలెక్టరేట్ లో విచారణ కొనసాగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇగ కాస్కో రేవంత్ రెడ్డి...



### - టిఆర్ఎస్ ఎమ్మెల్సీ రవీందర్రావు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21,( నిజం న్యూస్)మహబూబాబాద్ లో కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే మహ ధర్నాకు హై కోర్టు అనుమతి.ఈ సోమవారం మహ ధర్నా. నేటి ధర్నాను పర్మిషన్ పేరుతో అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఇంకా గొప్పగా వెల మందితో ధర్నాసభనిర్వహిస్తాం.ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు.

# కేంద్రాలు తెరిచారు..కొనుగోలు మరిచారు...










### - అమ్ముకునేందుకు రైతుల పడిగాపులు
### - దళారులకు విక్రయిస్తూ నష్టపోతున్న రైతులు
### - కేంద్రాల్లోనే లారీలు పెట్టి మరీకొంటున్న దళారులు

నర్సింహులపేట నవంబర్ 21(నిజం న్యూస్) రిపోర్టర్: తెలంగాణ సర్కారు రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నారు. 25 రోజుల క్రితమే రైతులు వరి కోతలు ప్రారంభించారు. పంట పొలాల్లో కోత కోసి నేరుగా రైతులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రదేశానికి ధాన్యం తీసుకువచ్చి రాశులు పోస్తున్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో తీసుకొచ్చారు రాత్రి వేళలో రాశుల దగ్గర నిద్ర పోవాలంటే పాములు తేళ్లు వలన చాలా భయమేస్తుంది రాశుల చుట్టూ మేకలు గొర్లు మేస్తున్నాయి ఇందులో కొన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించినప్పటికీ కొనుగోలు ప్రారంభం కాలేదు. మరికొన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించలేదు. సకాలంలో అధికారులు కేంద్రాలు తెరిచి ధాన్యం కొనుగోలు చేస్తారని భావించినా రైతులకు చేదు అనుభవం ఎదురైంది. ధాన్యం తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసి రాశుల వద్ద రక్షణ కోసం కాపలా ఉంటున్నారు. కొన్ని గ్రామా ల్లో ఇప్పట్లో కేంద్రాలు ప్రారంభమయ్యే పరిస్థితి లేకపోవడం, కేంద్రాలు ప్రారంభించిన గ్రామాల్లో కాంటా కాకపోవడంతో రైతులు తక్కువ ధరకు దళారులకు ధాన్యం విక్రయిస్తున్నారుప్రభుత్వ మద్దతు ధర రూ.2303(ఏగ్రేడ్), 2280 కామన్ రకానికి ఉండగా, రైతులు మిల్లుల్లో రూ.1800 నుంచి 1850 (క్వింటాల్) చొప్పున విక్రయించి నష్టపోతున్నారు. మిల్లుల్లో ధాన్యం విక్రయాలు జరిపిన రైతులకు వెంటనే డబ్బులు కావాలంటే 2శాతం కటింగ్‌తో కొందరు మిల్లర్లు డబ్బులు చెల్లిస్తున్నారు. రోజుమారుతున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు.కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు అక్కడ ఎలాంటి వసతులు... కల్పించడం లేదు. తాగునీటి వసతి, టార్పాలిన్లు, టెంట్లు, ధాన్యాన్ని తూర్పార పట్టేందుకు, జల్లి చేసేందుకు యంత్రాలు ఇప్పటి వరకు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయలేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కాంటా కావడం లేదు. దీంతో మధ్య దళారులు లారీ, ట్రాక్టర్లు తీసుకువచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. నిబంధనల మేరకు దళారులు కేంద్రాల వద్దకు వచ్చి కొనుగోలు చేయవద్దు కానీ స్థానికంగా నెలకొన్న పరిస్థితుల వల్ల దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లోని కేం ద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించి రైతులను ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### నెల రోజులయ్యింది...

పండించిన ధాన్యం కేంద్రంలో అమ్ముకుందామని తీసుకువచ్చి నెల రోజులు అవుతున్నది. రోజూ ధాన్యం కుప్పలను ఆరబోయడం తిరిగి రాశి చేసి ఇంటికి వెళ్లడం పరిపాటిగా మా రింది. కేంద్రం తెరిచి కాంటా పెట్టకపోవడంతో తక్కువ ధరకు ఇవ్వాలని కొందరు దళారులు తిరుగుతున్నారు. ఇప్పటికే పది లారీల వరకు కొనుగోలు చేశారు. తక్కువ ధరకు ఇవ్వడం ఇష్టం లేక నేను విక్రయించలేదు. అధికారులు చర్యలు చేపట్టి రైతు లు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పు డు కొంటేబాగుంటది.

## లంబాడీల తో భయపడ్డ రేవంత్ రెడ్డి ప్రభుత్వం - నైతిక విజయం కేటీఆర్ దే

### - లంబాడీల సత్తా ఏంటో మానుకోట గడ్డ నుండి రేవంత్ రెడ్డికి చూపిస్తాం. లంబాడి హక్కుల పోరాట సంఘ%శీ%, గుగులోతు భీమా నాయక్.
### - గిరిజన కాంగ్రెస్ ఎమ్మెల్యే లు రామచంద్రు నాయక్ ,మురళీ నాయక్,ఎంపీ బలరాం నాయక్ గార్ల పై మండిపడ్డ గుగులోతు భీమా నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటి నివాసం వద్ద విలేకరుల సమావేశంలో లైవ్లో రేవంత్ రెడ్డి పై విరుచుకుపడ్డ భీమా నాయక్ , లంబాడి హక్కుల పోరాట సంఘం నేతలు.అసాంఘిక శక్తులను అడ్డుకొని అరెస్టు చేయాల్సిన పోలీసులే వారికి అండగా నిలబడడం, జిల్లాలో 144 సెక్షన్ విధించడం అంటే అప్రజాస్వామిక చర్య మానుకోట జిల్లాలో కేటీఆర్ శాంతియుత సభకు పర్మిషన్ ఇవ్వకుండా ,144 సెక్షన్ విధించి జిల్లా ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమంటే రేవంత్ రెడ్డి ఎంత పిరికివాడో అర్థం చేసుకోవచ్చు.మేము అధికారం పక్షం కాదు ప్రతిపక్షం కాదు మేము ప్రజల పక్షం అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ కొట్లాడుతాం. మేమే (ఎల్ హెచ్ పీఎస్) ఆధ్వర్యంలో లంబాడీల భారీ బహిరంగ సభ మహబూబాబాద్ లో పెడతాం దానికి త్వరలో కేటీఆర్ ఏ ముఖ్యఅతిథిగా వస్తాడు - అప్పుడు ఎవడు అడ్డు వస్తాడో రండిచూసుకుందాం..లంబాడీల పక్షాన ఎవ్వరు కొట్లాడిన అది టిఆర్ఎస్ కానీ,బిజెపి కానీ,వామపక్షాలు కానీ వారి అందరిని స్వాగతిస్తాం - కానీ లంబాడీల సభను అడ్డుకోవడానికి మీరు ఎవరు ?గిరిజనులతో రేవంత్ రెడ్డి రాజకీయం చేయాలనుకుంటే ఖబడ్దార్ లగచర్ల లంబాడీలు మహిళలపై అసభ్యకరంగా దమనకాండ చేస్తుంటే కాంగ్రెస్ గిరిజన ఎమ్మెల్యేలు ఎక్కడ పండుకున్నారు అని ప్రశ్నించిన భీమా నాయక్,రేవంత్ రెడ్డి లంబాడి గిరిజనులతో పెట్టుకోవాలనుకుంటే రండి చూసుకుందాం - మీ రెడ్డి జనాభా వర్సెస్ లంబాడి జనాభా దామాషా ప్రకారం కొట్లడుదాం.చావనైనా చస్తాం గానీ - లంబాడి భూముల జోలికొస్తే ఊరుకోం మేము వీర తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు ఠాను నాయక్ వారసులం.ఈ సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర వికలాంగుల విభాగం అధ్యక్ష కార్యదర్శులు రాందాస్ నాయక్ - డిఎస్ బాలునాయక్, మాజీ ఎంపిటిసి సంజీవ నాయక్,మాజీ సర్పంచ్ చంద్రు నాయక్,మాజీ సర్పంచ్ జగ్య తండ శంకర్ నాయక్,కెవ్ల నాయక్, మహబూబాబాద్



జిల్లా కార్యదర్శి రాంచందర్ నాయక్, కురవి మండల అధ్యక్షుడు శ్రీను నాయక్,రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్,వీరన్న నాయక్,మోహన్నాయక్,బాబు నాయక్,జటోత్ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల పోలపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య




తొర్రూరు నవంబర్ 21 (నిజం చెప్పుతాం) మండలంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల పోలపల్లి లో గల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యార్థులను అడిగి తెలుసుకు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు అదేవిధంగా ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల పోలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు సిఆర్పి ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని జరుపుకున్న ముదిరాజులు



నర్సంపేట (నిజం చెపుతాం) నవంబర్ 21: వరంగల్ జిల్లా, నర్సంపేట మండలంలో గల రాజేశ్వరరావుపల్లి లో గురువారం నాడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని, రాజేశ్వర్రావుపల్లి లోని ముదిరాజ్ కులానికి చెందిన గ్రామస్తులు మత్స్య జెండా ఎగురవేసి చేసి ఘనంగా నిర్వహించారు. మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు పిట్టల సుమన్ మత్స్యకారుల జెండా ఎగురవేసిన అనంతరం సుమన్ ముదిరాజ్ సభ్యులతో మాట్లడుతూ.. ప్రతి ఒక్కరూ ముదిరాజ్ సంఘలో భాగం కావాలి, అలాగే ప్రతి సభ్యుడు లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకొని మీ ఇంటికి అండగా ఉండాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం నుంచి ముదిరాజులకు సంబంధించిన పథకాలు వచ్చేలా చేసుకుందాం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పిట్టల తిరుపతి, బొజ్జ బాబు, బిజ్జ స్వామి, రెడ్డి గణేష్, ఎద్దు మోగిలి మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రామగుండం పారిశ్రామిక కేంద్రంలో రెవెన్యూ రికవరీ




రామగుండం నవంబర్ 21. (నిజం చెపుతాం) రామగుండం నగర పాలక సంస్థ ఆస్తి పన్ను మొండి బకాయలు వసూలు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో .. రామగుండం మండల తహశీల్దార్, అధికారులు, రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించడానికి చర్యలు తీసుకోవడంతో ఒక్కటొక్కటిగా.. వసూలవుతున్నాయి. ఇంటి నెంబర్ 22-8- 115కు, సంబందించి రామగుండం నగర పాలక సంస్థకు బకాయపడిన ఆస్తి పన్ను రూ. 24,81, 668 లు,గురువారం వసూలయింది. మాతంగి కాలనీ లోని సదరు ఆస్తికి సంబందించిన పన్ను బకాయలను యాజమానుల తరపున హర్ష, వెంకటేశం,నూరుల్ హుస్సేన్ లు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ కి స్వయంగా చెక్కు రూపంలో అందించారు. రామగుండం నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ( రెవెన్యూ ) ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు శంకర్ రావు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఆక్రమణ వివాదంలో ఇరుక్కున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్


### - సుబేదారి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21,( నిజం న్యూస్)30 సంవత్సరాల నుండి వేధిస్తున్నారూ అంటూ బాధితుల ఆవేదన, నగరంలోని హంటర్ రోడ్డు వినాయక నగర్ రోడ్డు 1 దుర్గా దేవి కాలనీ లో 500 గజాల స్థలాన్ని ఆక్రమణకు ప్రయత్నం చేసిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ యజమానులకు చెందిన కంటైనర్ తో పాటు గృహపకరణ వస్తువులను దొంగలించిన విషయంలో మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై పలు సెక్షన్ లలో కేసు నమోదు. బాధితుల పై దాడి చేసి సెల్ ఫోన్లు గుంజుకున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో పాటు అతని అనుచరులు, భూమి ఆక్రమించి ఎస్సీ, ఎస్టీ కేసు పెడతామని బెదిరిస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అనుచరులు.

## పర్మిషన్స్ లేకుండా నవోదయ కోచింగ్ నిర్వహిస్తున్న బిట్స్ స్కూల్

### - అదనంగా ఒక్కొక్కరి దగ్గర 5000 వసూళ్లు




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 21: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిట్స్ స్కూల్ నీ సందర్శించిన జై మహాభారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్పీకె సాగర్. బిట్స్ స్కూల్లో ఎటువంటి పర్మిషన్స్ లేకుండా నవోదయ క్లాస్ లను నడుపుతూ ఒక విద్యార్థికి 5000 రూపాయల చొప్పున అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చి స్టేట్ సిలబసే కాకుండా సెంట్రల్ సిలబస్ ను చెబుతూ రెండో శనివారము మరియు ఆదివారాలు కూడా స్కూలు నడిపిస్తూ పిల్లలను మానసికంగా ఇబ్బంది పెడుతున్న, బిట్స్ స్కూల్ పర్మిషన్ రద్దు పరచాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని, దీనిపైన జిల్లా విద్యాశాఖ అధికారికి పలుమార్లు రాతపూర్వకంగా చెప్పిన కూడా ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎటువంటి చర్యలు స్కూలుపై తీసుకోలేదు కావున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ తక్షణమే బిట్స్ స్కూల్ పై విచారణ జరిపించండి. దీనికి సహకరిస్తున్న డిఈఓ పై తగిన చర్యలు తీసుకోవాలని జై మహాభారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్పీకె సాగర్ తెలిపారు.

# కుటుంబ ఇంటింటి సర్వే ఫారాల నమోదులో అపరేటర్ల పాత్ర కీలకం

### - రెవెన్యూఅదనపు కలెక్టర్ బెన్ షాలం.

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 21( నిజం న్యూస్)సమగ్ర కుటుంబ ఇంటి సర్వే ఫారాల నమోదులో డాటా ఎంట్రీ ఆపరేటర్ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాల నమోదుపై జిల్లాలోని మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్, తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్యాలయాల్లో పనిచేసే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వంద శాతం పూర్తయిన తర్వాత సర్వే ఫారాలలోని అన్ని వివరాలను కంప్యూటర్ల లో నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అయితే వివరాల నమోదు విషయంలో ఆపరేటర్లు ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వరాదని చెప్పారు. ఈ.బి ల వారీగా ఎన్యుమరేటర్లు సేకరించిన ఇంటింటి వివరాల నమోదు ప్రక్రియ సమయంలో ఆయా ఈ. బీ లకు సంబంధించిన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ల సమక్షంలోనే జరుగుతుందని, ఆపరేటర్లు కంప్యూటర్లో నమోదు చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించాలని, ఆ ఫారాలలో ఏం ఉంటే ఆ వివరాలనే నమోదు చేయాలని తెలిపారు. కుటుంబ వివరాల నమోదు ను ఆపరేటర్లు గోప్యంగా ఉంచాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కంప్యూటర్లలో నమోదు చేసిన వివరాలు బయటికి రాకూడదన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేపట్టిందని, దీనిని డాటా ఎంట్రీ ఆపరేటర్లు గుర్తు పెట్టుకుని వివరాలను కంప్యూటర్లలో ఎంట్రీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. శిక్షణలో ఈ.డీ.ఎం విజయ్ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఫారాల ఎంట్రీ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆపరేటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో



సిపిఓ యోగానంద్, శ్రీదేవి,డిపిఒ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు కు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ ఛైర్మన్



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 21 ( నిజం న్యూస్)జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఇన్ యార్డు నందు బుధవారం మార్కెట్ యార్డ్ కు రైతులు అమ్మకానికి తెచ్చిన ధాన్యాలు కాంటాలు జరిగే సమయములో మార్కెట్ కమిటీ ఛైర్మన్ సదాశివారెడ్డి పరిశీలించారు. బుధవారం మార్కెట్ యార్డ్ కు వచ్చిన ధాన్యాల ధరలు గరిష్ఠ స్థాయికి చేరడంతో రైతులకు లాభం చేకూరుతుందని ఆశ భవం వ్యక్తం చేశారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టి కి తీసుకురావాలని ఆయన కోరారు. అమ్మిన తరువాత తక్ పట్టిలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి.శరణప్ప మరియు మార్కెట్ కమిటీ సూపర్వైజర్ లక్ష్మణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళాశక్తి క్యాంటీన్ ను సందర్శించిన మాజీడీడీ సీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి




నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 21 ( నిజం న్యూస్)నారాయణపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ చిన్న పిల్లల ఆసుపత్రి పక్కన ఇటీవలే ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సందర్శించారు. ఎవరూ ఊహించని విధంగా ఒక సామాన్య (కస్టమర్ వినియోగదారుని)గా రావడంతో క్యాంటీన్ నిర్వహకులు, అక్కడి ప్రజలు ఆశ్చర్యానికి లోనయ్యారు. క్యాంటీన్ కి వచ్చిన శివకుమార్ రెడ్డి ముందుగా క్యాంటీన్ వంటగదిని పరిశీలించారు. అనంతరం క్యాంటీన్ లో మాములు కస్టమర్ గా అక్కడున్న వగ్రాణి, బజ్జి, పెరుగన్నం తిని బాగున్నాయని క్యాంటీన్ నిర్వహకులను అభినందించారు. రోజు ఇలాగే నాణ్యమైన వంటకాలను వండి విక్రయించాలని సూచించారు. మహిళలు స్వయం ఉపాధి సాధించి, వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళే నిలబడి, ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో మహిళలు వ్యాపారం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిరుణాలు మంజూరు చేస్తున్నారని, వాటిని మహిళల సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన దిశగా ముందుకు సాగాలని సూచించారు. నారాయణపేటలో ప్రారంభించిన మహిళా శక్తి క్యాంటీన్ ను అదరించాల్సిన అవసరం ఉందని, జిల్లా ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన అధికారులు ఏమైనా సభలు, సమావేశాల సందర్భంగా అల్పాహార, భోజనాల ఆర్డర్లను మహిళా శక్తి కాంటీన్ల నిర్వాహలకు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన కోరారు. చివరగా తాను, తనతో పాటు అల్పాహారం తిన్న నలుగురి బిల్లును కూడా శివకుమార్ రెడ్డి చెల్లించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ సదాశివరెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ బండి వేణుగోపాల్, కౌన్సిలర్ సలీం, కాంగ్రెస్ నాయకులు గందే చంద్ర చంద్ర కాంత్, కోట్ల రవి పాల్గొన్నారు.

# గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 21 (నిజం చెబుతాం)హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించడం జరిగింది. చెరువులో నుంచి తీసిన గుర్రపు డెక్కను చెరువు కట్టపై వేయడంతో దోమల సమస్య యధావిధిగా ఉండడంతో జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ గుర్రపు డెక్కను ఇక్కడి నుంచి తరలించాలని కోరడంతో. రామ్కీ వారు గురువారం గుర్రపు డెక్కను చెరువు కట్టపై నుంచి డంపు యార్డుకు తరలించే పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడమైనది. మరో రెండు మూడు రోజుల్లో నాచారం డివిజన్లో దోమల సమస్య పూర్తిగా తొలగి పోనట్లు కార్పొరేటర్ తెలియజేసారు. తొలగింపు పనులను కార్పోరేటర్ ఈరోజు పర్యవేక్షించడం జరిగింది. అలాగే చెరువు కట్టపై పేరుకుపోయిన చెత్తను కూడా తొలగించాలని రామ్కీ ఇన్చార్జ్ నవీన్ రెడ్డికి కార్పొరేటర్ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేకర్ మేకల ముత్యం రెడ్డి విఠల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ భూపాల్ రెడ్డి మక్బూల్ ఆంజనేయులు హెచ్ఎంటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోటేశ్వరరావు యాదగిరి రెడ్డి నర్సింగ్ రావు కిరణ్ నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 21 (నిజం చెబుతాం) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ కాలనీ నీ చెందిన వెల్పుకొండ లీలావతి కి మంజూరైన 36,000/- రూపాయల చెక్కును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ బాసటగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ అవకాశాలను అందరూ వినియోగించుకోవాలి అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు,

# మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

### - గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.



శేరిలింగంపల్లి, నవంబర్ 21 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ నాయకులు, కాలనీ వాసులు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని గచ్చిబౌలి కార్పొరేటర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య చర్యలు తీసుకోవాలని మరియు అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని ,మెరుగుపరచాలని విద్యుత్ సమస్యలను మరియు విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కోరగా..కార్పొరేటర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు నాయక్,శ్రీనివాస్, నరసింహ స్వామి, బాలకృష్ణ, వేంకటేశ్వర రెడ్డి, నారాయణ, కృష్ణ,లాల్ సింగ్,విజయ్,హీర్య,మోహన్ బాబు, వెంకటేష్ నాయక్, రాజు, సురేష్,గోపాల కృష్ణ, సత్యనారాయణ రాజు, కళ్యాణ్ నాయక్, రమేష్, హాసన్ భాయ్,ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీపై కీలక చర్చలో పాల్గొన్న సిఎన్ రెడ్డి




జూబ్లీహిల్స్ నవంబర్ 21 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ చీఫ్ రేషనింగ్ అధికారి ఫణింద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ కమిటీ సమావేశంలో రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సమావేశంలో రేషన్ పంపిణీకి సంబంధించిన ఆందోళనలను చర్చించి ప రి ష్ క రి ం చా ల ని నిర్ణయించారు రేషన్ డీలర్లు నిత్యావసర సరుకులను ఎలా పంపిణీ చేస్తారో సీఎన్ రెడ్డి పరిశీలించారు అక్రమాలు అవకతవకలు రేషన్ పంపిణీలో సంభావ్య అవకతవకలపై సీఎన్ రెడ్డి చర్చించారు రేషన్ నాణ్యత లబ్ధిదారులకు నాణ్యమైన రేషన్ అందజేయడంపై సమావేశంలో దృష్టి పెట్టారు అవసరమైన వారికి సకాలంలో రేషన్ పంపిణీని నిర్ధారించడంపై కూడా చర్చలు కేంద్రీకృతమై ఉన్నాయి విజిలెన్స్ కమిటీ సభ్యునిగా జిహెచ్ఎంసి నుండి రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సమావేశంలో కీలక పాత్ర పోషించారు రేషన్ పంపిణీలో పారదర్శకత జవాబుదారీతనం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.

# భారత రాష్ట్రపతికి అభినందనలు తెలిపిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 21 ( నిజం చెబుతాం ) భారత రాష్ట్రపతి ద్రౌపతి మూర్ము ను బేగంపేట విమానాశ్రయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేసిన తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

# సీఎం సహాయనిది చెక్కు అందజేత



మాడ్గుల నవంబర్ 21 (నిజం చెపుతాం): మండలంలోని గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన అందుగుల రామచంద్రి అనారోగ్యంతో బాధపడుతు కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొంది సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును అదే గ్రామానికి చెందిన న్యాయవాది ఇట్టే సాయి కుమార్ రెడ్డి బాధితునికి 51 వేల రూపాయలు చెక్కును గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోడేండ్ల రాములు, నజీర్, మైబెల్లి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోరబండ డివిజన్ కుటుంబ సర్వే ప్రగతికి ముందడుగు



జూబ్లీహిల్స్ నవంబర్ 21 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్లో ప్రతిష్టాత్మకంగా సామాజిక ఆర్థిక విద్యా ఉద్యోగ రాజకీయ కులాల సర్వే నిర్వహించారు ఈ సర్వే డివిజన్ యొక్క జనాభా సామాజిక ఆర్థిక ల్యాండ్స్కేప్ను అర్థం చేసుకోవడానికి అభివృద్ధి కార్యక్రమాలను ఎనేబుల్ చేయడానికి ఒక ముఖ్యమైన అడుగు సమగ్ర కుటుంబ సర్వే లక్ష్య%శీ% బోరబండ డివిజన్లోని కుటుంబాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించడమే సర్వే యొక్క ముఖ్య ఉదేశ్యం కుటుంబ వివరాల ఖచ్చితమైన డాక్యుమెంటేషన్ ఉండేలా సర్వేలో పాల్గొనాలని బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ నివాసితులను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా యూసుఫ్గూడ సర్కిల్-19 టీపీఓ వెంకట కిషన్ రావు వినాయక్ రావు నగర్ బస్తీ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న మోషన్ హైదారాబాద్ పోల్కే స్కూల్ పై ఫిర్యాదు..



శేరిలింగంపల్లి, నవంబర్ 21 ( నిజం చెపుతాం ) :- చందానగర్ లో తెలంగాణ పాఠశాల విద్యాబోర్డు నుండి అనుమతులు లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్న మోషన్ హైదరాబాద్ ఫోల్కే స్కూల్ ప్రైవేట్ పాఠశాలపై గురువారం రోజు మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసిన బిజెవైఎం రాష్ట్ర నాయకులు రాగిరి సాయిరాం గౌడ్ దీనికి స్పందించిన మండల విద్యాధికారి తక్షణమే నోటీసులు జారీ చేస్తామని తప్పకుండా సదరు పాఠశాలపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉత్తర్వులకు తిలోదకాలిచ్చి ఇష్ట రీతిన ఫీజులు వసూలు చేస్తే మూల్యం చెల్లించక తప్పదు అని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రోడ్ల మీద పొంగి పొర్లుతున్న డ్రైనేజీ నీరు...



శేరిలింగంపల్లి, నవంబర్ 21 ( నిజం చెపుతాం ) : - మియాపూర్ డివిజన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ (మీసేవ దగ్గర్లో ) డ్రైనేజీ పొంగి పొర్లుతుంది, అక్కడున్న ప్రజలు దుర్వాసన సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు .ముఖ్యంగా అక్కడ వాహనాలు ఎక్కువ రాకపోకలు జరుగుతుంది. ట్రాఫిక్ జామ్ అవ్వడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కారం చెయ్యాలని కోరుకుంటున్నాను.

# రహమత్ నగర్ లైబ్రేరియన్ శ్రీనివాస్ సమాజ సేవకు సన్మానం




జూబ్లీహిల్స్ నవంబర్ 21 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ సమాజానికి విశేష సేవలందించిన రహమత్ నగర్ లైబ్రేరియన్ శ్రీనివాస్ను కార్పొరేటర్ సిఎన్ రెడ్డి సత్కరించారు శ్రీనివాస్ గత కొన్నేళ్లుగా రహమత్ నగర్లోని తన సొంత భవనంలో గ్రంథాలయాన్ని నిర్వహిస్తూ స్థానికులకు ఎనలేని సేవలు అందిస్తున్నారు సిఎన్ రెడ్డి శ్రీనివాస్ అంకితభావాన్ని కొనియాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ లైబ్రరీ మా పరిసరాల్లో ఉండటం ఒక ఆశీర్వాదం నేను మీకు నా సహకారం అందిస్తానని హామీ ఇస్తున్నాను లైబ్రరీ అభివృద్ధికి నిధులు సమకూర్చడానికి కృషి చేస్తాను అని ఆయన చెప్పారు

# ఆయుష్ వెల్ సెంటర్ ప్రారంభం...



గండిపేట్, నవంబర్ 21 (నిజం చెపుతాం): కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు ప్రతి బస్తి దవఖానలో ఆయుష్ వెల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం లో భాగంగా గురువారం గుడిమల్కాపూర్ డివిజన్ లోని కార్వాన్ వార్డ్ ఆఫీసులో నూతనంగా ఆయుష్ వెల్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేవర వంశి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నర్మదా, డాక్టర్ శ్రీ లక్ష్మీదేవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో చెకుముకి పోటీలు




మాడ్గుల నవంబర్ 21(నిజం చెపుతాం) : మాడ్గుల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాల పోటీలను జిల్లా కన్వీనర్ జెడ్పిహెచ్ఎస్ ఇర్విన్ ప్రధానోపాధ్యాయులు పర్వతాలు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సర్దార్ నాయక్ పాల్గొన్నారు. ఈ పోటీలలో మాడ్గుల ఉన్నత పాఠశాల, ఇర్విన్ ఉన్నత పాఠశాల కొలుకులపల్లి ఉన్నత పాఠశాల,అవురుపల్లి పాఠశాల కలకొండ పాఠశాల నాగిల్ల,సెయింట్ మేరీస్, నవోదయ,రెయిన్ బో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాల నుండి జడ్.పి.హెచ్.ఎస్ ఇర్విన్ పాఠశాల,తెలుగు,ఇంగ్లీష్ మీడియంలలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక కావడం జరిగిందని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాల నుండి సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయి పోటీకి ఎన్నిక కావడం జరిగిందని పర్వతాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ మాడ్గుల ఉన్నత పాఠశాల హెచ్ఎం సుదర్శన్ కొలుకులపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం బాల నాగయ్య మాడ్గుల మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు దేవయ్య, రామకృష్ణ,రవీందర్, జగన్ నాగార్జున, రేఖ,యాదయ్య వివిధ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, గెలుపొందిన వారికి రెయిన్బో ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జగన్ సొంత ఖర్చుతో బహుమతులను అందించారు.నవంబర్ 28 నాడు జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన ప్రతి విద్యార్థి పాల్గొనేలా ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు చొరవ చూపాలని ఎంఈఓ సర్దార్ నాయక్ సూచించారు.

## జిహెచ్ఎంసి లో ఆల్ పార్టీస్ మీటింగ్...




గండిపేట్, నవంబర్ 21 (నిజం చెపుతాం): ఎస్ ఎస్ ఆర్ 2025 అండ్ స్పెషల్ క్యాంపెనింగ్ డేస్ ఈనెల 23, 24 తేదీన నిర్వహిస్తున్నట్లు జిహెచ్ఎంసి సర్కిల్ 13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిలపక్ష పార్టీ అధినేతలు, ఎంఐఎం పార్టీ నుంచి స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నుంచి సంతోష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నుంచి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమంలోని విద్యార్థులు పై కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న వార్డెన్

### - విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: నవంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొందిగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల పాఠశాలలో ఆవరణలో చల్లని చెట్ల కింద ముచ్చట్లకే పరితమైన ఉపాధ్యాయులు ఆశ్రమంలోని విద్యార్థులు పై కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న వార్డెన్ విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పై సరైన విద్యా బోధన క్రమ శిక్షణ ఈ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో కరువు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్న విద్యార్థిని తల్లిదండ్రులు

## సిపిఐపార్టీ శతజయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎగరవేయాలి

### - సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం బుధవారం రాత్రి అమేర్ద గ్రామపంచాయతీ ఇరుగు శ్రీకాంత్ అధ్యక్షత సిపిఐ శాఖ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ,సిపిఐ మండల కార్యదర్శి,అనంతనేని సురేష్ మాట్లాడుతూ..పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా గ్రామాల్లో సిపిఐ పార్టీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దీనికోసం పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా పనిచేస్తుందని అందుకోసం పార్టీని ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. యువత ముందుకు రావాలని పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలని దీని కోసం పెద్ద ఎత్తున గ్రామాల్లో కదలిక తీసుకురావాలని, యువత రాజకీయాలకు వచ్చినప్పుడే పార్టీ బలంగా ఉంటుందని పిలుపునిచ్చారు,,అనంతరం శాఖ సమావేశంలో 11 మందితో సిపిఐ పార్టీ నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి, మేలపూర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, అక్కనపల్లి నాగేంద్రబాబు, తోట వెంకట నరసయ్య, సిపిఐ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.. గ్రామాన ఎర్రజెండా ఎగరవేయాలి

## ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే

### - ఐటీడీఏ పీవో సమన్వయంతో నేడు భాదితులకు అందజేత.

భద్రాచలం నవంబర్ 21 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని వయసు పైబడిన పేదలు,వృద్ధులుకంటిసంబధితఅనారోగ్యసమస్యలతోభాధపడుచుండగామనవీయకోణం లో,సేవాదాతృత్వానికి కొలమానంగానిలిచేఇండియన్రెడ్క్రాస్.సొసైటీ,మారుతి నర్సింగ్కాలేజ్.లయన్స్క్లబ్భద్రాచలంవారిసమన్వయసహకారంతోమారుతికాలేజీవేదిక,ఐ.టీ.డీ.ఏ.పి.ఓ.రాహుల్.సమన్వయంతోఉచితనేత్రశాస్త్రచికిత్సశిబిరముమరియుకంటిచూపుతక్కువకలిగినసుమారు350మంది,వృద్ధులుపెద్దలకుఉచితకళ్ళజోళ్ళ,పంపిణీ,కార్యక్రవ్రానికిశ్రీకారంచుట్టిననియోజకవర్గశాసనసభ్యులు.ప్రజానాయకులుతెల్లంవెంకటరావు,ఈ కార్యక్రమంలోభద్రాచలంమండలనాయకులుభీమవరపువెంకటరెడ్డి,భోగాలశ్రీనివాస్ రెడ్డి,ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులు, మారుతి కాలేజ్ యాజమాన్యం,విద్యార్థులు నేత్ర చికిత్స బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# 23 మందితో నూతన పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### - పలు తీర్మానాలను ఆమోదించిన 8 వ సిపిఐఎం మహాసభ




భద్రాచలం నవంబర్ 21 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పోరాటాల గడ్డ భద్రాచలం పట్టణ ఉద్యమ రథసారథిగా గడ్డం స్వామి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని గుప్త ఫంక్షన్ హాల్ లో సీతారాం ఏచూరి నగర్ కుంజ కృష్ణకుమారి ప్రోగ్రాం లో జరిగిన సిపిఐఎం భద్రాచలం పట్టణ ఎనిమిదవ మహాసభ లో 23 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా పట్టణ కార్యదర్శిగా గడ్డం స్వామిని మహాసభ లో 300 మంది ప్రతినిధుల సమక్షంలో గడ్డం స్వామి తిరిగి రెండోసారి పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఏడుగురితో నూతన కార్యదర్శి వర్గం ఎన్నిక మహాసభలో ముఖ్యకట్టమైన కమిటీ ఎన్నిక ప్రక్రియలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మరో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ సమక్షంలో భద్రాచలం పట్టణ సిపిఐఎం నూతన కార్యదర్శి వర్గం కార్యదర్శి గడ్డం స్వామి తో కలుపుకొని ఏడుగురుతో ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి వర్గం లో ఎంబీ నర్సారెడ్డి సున్నం గంగ బండారు శరత్ బాబు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి లో నూతన కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.తీర్మానాలకు ఆమోదం పలికిన 8 వ మహాసభమూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సాధించిన విజయాలతో పాటు ఎదుర్కొన్న ఒడిదుడుకులను సుదీర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించింది. అందులో ప్రధానంగా పట్టణాన్ని ముంపునుండి కాపాడేందుకు కరకట్ట పునర్నిర్మాణం చేపట్టాలని కోరుతూ మహాసభ తీర్మానాన్ని ఆమోదించింది. అదేవిధంగా భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని మహాసభ తీర్మానించింది. రామాలయ అభివృద్ధిలో నిర్వాసితులు అవుతున్న వ్యాపారులందరికీ పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించి నష్టపరిహారం అందించాలని మహాసభ ప్రతినిధుల బృందం తీర్మానానికి ఆమోదం పలికారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధిని కేటాయించాలని ఈ మహాసభ తీర్మానించింది. వీటితోపాటు ప్రధానంగా భద్రాచలాని ఒకే పంచాయతీగా ఉంచి వెంటనే ఎన్నికలు జరపాలని సిపిఐలిసిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శిగా గడ్డం స్వామి.కార్యదర్శి వర్గంలో కార్యదర్శి తో పాటు మరో ఆరుగురికి చోటు.23 మందితో నూతన పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.పలు తీర్మానాలను ఆమోదించిన 8 వ సిపిఐఎం మహాసభపోరాటాల గడ్డ భద్రాచలం పట్టణ ఉద్యమ రథసారథిగా గడ్డం స్వామి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని గుప్త ఫంక్షన్ హాల్ లో సీతారాం ఏచూరి నగర్ కుంజ కృష్ణకుమారి ప్రోగ్రాం లో జరిగిన సిపిఐఎం భద్రాచలం పట్టణ ఎనిమిదవ మహాసభ లో 23 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా పట్టణ కార్యదర్శిగా గడ్డం స్వామిని మహాసభ లో 300 మంది ప్రతినిధుల సమక్షంలో గడ్డం స్వామి తిరిగి రెండోసారి పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఏడుగురితో నూతన కార్యదర్శి వర్గం ఎన్నికమహాసభలో ముఖ్యకట్టమైన కమిటీ ఎన్నిక ప్రక్రియలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మరో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ సమక్షంలో భద్రాచలం పట్టణ సిపిఐఎం నూతన కార్యదర్శి వర్గం కార్యదర్శి గడ్డం స్వామి తో కలుపుకొని ఏడుగురుతో ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి వర్గం లో ఎంబీ నర్సారెడ్డి సున్నం గంగ బండారు శరత్ బాబు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి లో నూతన కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.తీర్మానాలకు ఆమోదం పలికిన 8 వ మహాసభలిమూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సాధించిన విజయాలతో పాటు ఎదుర్కొన్న బూడిదలుకులను సుదీర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించింది. అందులో ప్రధానంగా పట్టానని ముంపునుండి కాపాడేందుకు కరకట్ట పున నిర్మాణం చేపట్టాలని కోరుతూ మహాసభ తీర్మానాన్ని ఆమోదించింది. అదేవిధంగా భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని మహాసభ తీర్మానించింది. రామాలయ అభివృద్ధిలో నిర్వాసితులు అవుతున్న వ్యాపారులందరికీ పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించి నష్టపరిహారం అందించాలని మహాసభ ప్రతినిధుల బృందం తీర్మానానికి ఆమోదం పలికారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధిని కేటాయించాలని ఈ మహాసభ తీర్మానించింది. వీటితోపాటు ప్రధానంగా భద్రాచలాని ఒకే పంచాయతీగా ఉంచి వెంటనే ఎన్నికలు జరపాలని సిపిఐ ఎనిమిదో మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మహాసభలో ఆమోదం పలికిన తీర్మానాల అమలు కోసం పార్టీ నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహించాలని మహాసభకు హాజరైన ప్రధాన నాయకత్వం కమిటీకి స్పష్టం చేసింది. ఎనిమిదో మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మహాసభలో ఆమోదం పలికిన తీర్మానాల అమలు కోసం పార్టీ నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహించాలని మహాసభకు హాజరైన ప్రధాన నాయకత్వం కమిటీకి స్పష్టం చేసింది.

# భారతీయ జనతా పార్టీ భద్రాచల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం

భద్రాచలం నవంబర్ 21 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతీయ జనతా పార్టీ భద్రాచల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ నివాసము నందు జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజాధర్మ మాట్లాడుతూ గత 80 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా సభ్యత కార్యక్రమం జరుగుచున్నది అందులో భాగంగా భద్రాచల నియోజకవర్గ నందు 10000 సభ్యత్వాలకు చెరువులో ఉన్నామని అన్నారు. సభ్యత్వం తీసుకున్న వారందరూ కు ధన్యవాదాలు తెలుపుతూ. పట్టణంలోని సభ్యత్వాలకు కృషి చేసిన పట్టణ నాయకులకు ధన్యవాదాలు. పట్టణంలో 41 పోలింగ్ బూతులు కు 9 శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించడం జరిగినది. పట్టణ అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్రావు మొదటి క్రియాశీల సభ్యత్వము రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజ ధర్మా కి ఇవ్వటం జరిగినది. పట్టణములో 100 సభ్యత్వాలు చేసిన వారు క్రియాశీల సభ్యత్వము పట్టణ కమిటీ ద్వారా తీసుకోవాలని సూచించినారు. మహిళలు 50 సభ్యత్వాలు చేసి క్రియాశీల సభ్యత్వము తీసుకోగలరు.ఎస్టి ఎస్సి మహిళలు 25 సభ్యత్వాలు చేసి క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న. ముత్యాల శ్రీనివాస్. భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి మునిశెట్టి నిఖిల్. ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్. గడ్డం శ్రీహరి. సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు. ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సుంకర మోహన్ కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.




# సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో డాక్టర్.రంగారెడ్డి 41వ కంటూన్యూస్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ప్రారంభం...

### - వారం రోజులపాటు శిక్షణ తరగతులు...
### - ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్...





గండిపేట్, నవంబర్ 21 (నిజం చెపుతాం): డాక్టర్.రంగారెడ్డి 41వ కంటూన్యూస్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని గురువారం మెహిదీపట్నం సరోజినీ దేవి కంటి ఆసుపత్రి లో ప్రారంభించారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని ఆధ్వర్యంలో వారం రోజులపాటు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి 250 మంది పీజీ విద్యార్థులతో పాటు డెలిగేట్స్ పాల్గొన్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్, గాంధీ ఆసుపత్రి హెచ్ ఓ డి రవిశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజ్వలన చేసి వారు మాట్లాడారు.డాక్టర్ రంగారెడ్డి 41 వ కంటిన్యూస్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. దేశంలోనే సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు.ఈ ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ నెల 21 నుండి 27 వరకు జరగనున్న కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో డాక్టర్లుగా అయ్యే పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఓ పీ డి సేవలు, శస్త్రచికిత్స నైపుణ్యాలు, కేస్ ప్రెజెంటేషన్, చర్చ,చికిత్స, వారి డౌట్లను క్లియర్ చేస్తారని తెలిపారు. వారు భవిష్యత్తులో డాక్టర్లుగా అయ్యాక వారికి వైద్యం చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ ఎం ఓ నజఫిబేగం, ఆప్తమాలజీ హెచ్ ఓ డి వెంకటరత్నం, ఆస్పత్రి వైద్య బృందం, 250 మంది విద్యార్థులతో పాటు డెలిగేట్స్ పాల్గొన్నారు.

## శారీరక ఆరోగ్యం పోలీసుల జీవితాల్లో ఎంతో ముఖ్యం

### - డి.ఎస్.పి రవీందర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గల డి వీ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో గురువారం పోలీస్ సబ్‌డివిజన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ సతీష్ కుమార్, ఎస్సై మేడా ప్రసాద్ పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.పోలీసు సిబ్బందితో పాటు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ క్యాంప్ అందరి నుంచి ప్రశంసలు అందుకుంది. శారీరక ఆరోగ్యం పోలీసుల జీవితాల్లో ఎంత కీలకమో ఈ కార్యక్రమం ద్వారా మరోసారి తెలియజేశారు.డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, పోలీసుల పనితనానికి శారీరక ఆరోగ్యం ఎంతో అవసరం. ఈ తరహా క్యాంపులు మన ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అని తెలిపారు.సీఐ సతీష్ కుమార్ మరియు ఎస్సై మేడా ప్రసాద్ కూడా క్యాంప్ నిర్వహణకు తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఆరోగ్యపరమైన ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమం పోలీసులు మాత్రమే కాక, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టే ప్రయత్నంగా ప్రశంసలందుకుంది. డివిజన్ పోలీసు కుటుంబాల అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరశేఖర్, డాక్టర్ హరీష్,డాక్టర్ సాయి తేజ రెడ్డి, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ శ్రావ్య, డాక్టర్ వీర శేఖర్, డాక్టర్ శశిధర్, టెక్నీషియన్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను మరమ్మతులు చేయండి,ప్రజల ప్రాణాలను కాపాడండి



### - మాలమహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్

భద్రాచలం నవంబర్ 21 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణం లోరోడ్లపై గుంతలు ఏర్పడి ప్రజల ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉన్నందున రోడ్లను మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూసంబంధిత అధికారులను జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరిశేఖర్,వేడుకున్నారు గురువారంస్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన. మాట్లాడుతూ దక్షిణాఅయోధ్యగా. పేరుగాంచినభద్రాచల పట్టణంలో రోడ్లన్నీ గుంతల మయంగా ఏర్పడి భద్రాచలంకు వచ్చే లక్షలాది మంది యాత్రికులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని దేవుడు దర్శనానికి వచ్చే పరిస్థితి ఏర్పడిందని ,అదేవిధంగా స్థానిక ప్రజలు కూడాఅనే ఇబ్బందులకు గురవుతున్నారు కావున సంబంధించిన అధికారులు సత్వరమే స్పందించి రోడ్లను మరమ్మతులు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూ అధికారులను.వేడుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో సినిగిరి చిట్టిబాబు ,సిద్ది దేవయ్య ,సెనగ అర్జున్ ,అశోక్ ,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.